

నేడు భద్రాచలం, కొత్తగూడెంలలో బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల తారక రామారావు రోడ్ షో

8వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 19, నవంబర్ 2023 16 పేజీలు


# ఎన్నికల నిర్వహణకు.. పటిష్ట చర్యలు


## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం, ప్రభాతవార్త : జిల్లాలో స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలు ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేయకుండా పకడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా పోలీస్‌శాఖచే 18,జిల్లా యంత్రాంగం చే 15 అంతర్ జిల్లా, అంతరాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలు, అనుమానస్పద వ్యక్తులపై గట్టి నిఘా పెట్టి తనిఖీలు చేపట్టడం జరుగుందని పేర్కొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిటిక్ సర్వే లేన్స్ టీములు ఏర్పాటు చేసి నిరంతర నిఘా చేపట్టడం జరిగిందన్నారు. కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ ద్వారా చెక్ పోస్టుల నిఘా టీమ్‌లపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఎన్నికల్లో డబ్బు ప్రవాహం నియంత్రణపై బ్యాంకింగ్ లావాదేవీలు, డిజిటల్ చెల్లింపులపై ప్రత్యేక దృష్టి పెట్టి అనుమానస్పద ఖాతాలు, లావాదేవీపై గట్టి నిఘా పెట్టడం జరిగిందని, డిజిటల్ చెల్లింపులపై నిఘాలో భాగంగా చింతల చేను వీధి, నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఖాతా నుండి యూపీఐ ద్వారా రూ.2,69,256లకు సంబంధించి 40 లావాదేవీలు, నేలకొండపల్లి మండల కేంద్రం బీసీ కాలనీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఖాతా నుండి యూపీఐ ద్వారా రూ.1,51,308లకు

2వ పేజీలో...



# రాజకీయ వలసదారుల.. రూటే సపరేటు

కొత్తగూడెం, ప్రభాతవార్త : జిల్లా రాజకీయ ముఖచిత్రంలో రాజకీయ సిత్రాలు భలే.. భలే రంజుగా ఉంటున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న ఈసిత్రాలు ప్రజల్లో కార్యకర్తల్లో రాజకీయ విశ్లేషకుల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటినుంచి నేటి వరకు వలసదారుల లొల్లి కొనసాగుతూనే ఉంది. ప్రతి ఎన్నికల సమయంలో ఈవలసల వెల్లువ ఉంటుంది కాని ఈసారి కాస్త ఎక్కువగా కనిపిస్తుంది. ఈవలస దారులు కొంతమంది రాజకీయ భవిష్యత్తుకు హామీలు తీసుకుని వెళ్తుండగా మరికొంతమంది తమ రూటే సెప రేటు గా చేసుకుని వలసదారి పడుతున్నట్లు ప్రచారాలు సాగుతున్నాయి. ప్రధానంగా అధికార పార్టీ, కాంగ్రెస్, బిజెపిల మధ్య ఈవలస దారుల పోటి ఎక్కువగా ఉంది.

జంపు జిలానీలతో లాభం ఎంత.. నష్టం ఎంత...?

వారు ఇటు.. వీరు అటు.. అంతే...

రాజకీయ సినిమా పేరే మార్పు..

హీరోలు మళ్లీ వారే..



# విద్యార్థులకు అస్వస్థత

## ఆస్పత్రికి తరలింపు

10వ పేజీలో...



16వ పేజీలో...

## నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల పోలింగ్ స్టేషన్లను సందర్శించిన డీఎస్పీ

16 లో..



# ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

## - జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 18 – ప్రభాతవార్త: శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు ఉండేలా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అల అధికారులకు సూచించారు. శనివారం పోలీస్, రిటర్నింగ్, ఆర్అండ్‌బీ, సర్వేలాండ్స్ రికార్డ్సు శాఖల అధకారులతో ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాట్లపై ఆమె సమీక్షా సమావేశాన్ని పాల్వంచ అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. నవంబర్ 30న శాసనసభ ఎన్నికలకు పోలింగ్ ముగిసిన తరువాత డిసెంబర్ 3న పాల్వంచలోని అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపులకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

సంబంధించిన 87 లావా దేవీలు, నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఖాతా నుండి యూపీఐ ద్వారా రూ. 1,07,433లకు సంబంధించి 43 లావాదేవీలు ఓటర్లకు లంచం ఇచ్చి ప్రలోభాలకు గురిచేశారని నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగిందని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. పార్లమెంట్ సభ్యుల వాహనంలో హేటిరోగ్స్ సుమారు లక్ష టీ షర్టులు సీజ్ చేయడం జరిగిందని, ఏడు వేల గడియారాలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నుండి సీజ్ చేసి ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగిందన్నారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి నుండి 8,120 టీషర్టులు సీజ్ చేసి ఎఫ్ఐఆర్ బుక్ చేయడమైందని కలెక్టర్ తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నాటికి రూ. రూ.5,63,55,937ల నగదు, 248 కేసులకు గాను సీజ్ చేయడం జరిగిందని, ఇందులో రూ. 5,49,09,527ల నగదు, 243 కేసులకు సంబంధించి పరిష్కరించి తిరగి చెల్లించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. రూ. 14,46,410లకు సంబంధించి ఐదు కేసులు అపరిష్కృతంగా ఉన్నాయని, అదే విధంగా రూ.10,54,360ల విలువ గల బట్టలు/చీరెలకు సంబంధించి ఐదు కేసులు, రూ. 4,68,930ల విలువ గల గడియారాలకు సంబంధించి ఒక కేసు, రూ. 17,17,870ల విలువ గల గోల్డ్, సిల్వర్ మెటల్‌లకు సంబంధించి రెండు కేసులు, రూ. 15వేల విలువ గల క్రాకర్స్‌కు సంబంధించి ఒక కేసు, రూ.1,77,000ల విలువ గల స్టీల్ బాక్సులకు సంబంధించి ఒక కేసు, రూ. 1,24,073ల విలువ గల మొబైల్ ఫోన్‌లకు సంబంధించి ఒక కేసు నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా రూ. లక్ష విలువ గల టీషర్టులకు సంబంధించి ఒక కేసు, మొత్తంగా 12 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇందులో బట్టలు, చీరెలు, గోల్డ్, సిల్వర్, క్రాకర్స్, స్టీల్ బాక్సులు, మొబైల్ ఫోన్‌లకు సంబంధించి ఎనిమిది కేసులు పరిష్కారం కాగా, మిగతా 4 కేసులు ఆపరిష్కృతంగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే ముక్కు పుడకలు, చెవి కమ్మలు, వెండి ఆభరణాలు బహుమతులు ఇస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, జ్యూవెలరీ యజమానులు తమ వద్ద బల్క్‌గా (పెద్ద మొత్తంలో) ముక్కు పుడకలు, చెవి కమ్మలు, వెండి ఆభరణాలు కొనుగోళ్లు జరిగితే అట్టి వారి వివరాలు ఎన్నికల అధికారుల దృష్టికి తేవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు.

ఎన్నికల్లో నియమావళి ఉల్లంఘనలు జరగకుండా జిల్లా యంత్రాంగం ద్వారా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని, ఎన్నికల్లో ఎలాంటి అక్రమాలు, ఉల్లంఘనలు జరిగిన ఓటర్లు నిర్భయంగా సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా నైతికతతో, స్వేచ్ఛగా, న్యాయబద్దంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ పిలుపునిచ్చారు.

# వలసదారుల రూటే సప 'రేటు'

మొదటి పేజీ తరువాయి

ఏదయితేనేమి వారు అటు. వీరు ఇటు సినిమా పేరే(రా జకీయపార్టీ) మార్పు హీరోలు( నాయకులు) మళ్లీ వారే ఈతంతు గత 20రోజులుగా ప్రతిరోజు పండుగే అన్న చందంగా ఈచేరికల ప్రక్రియ కొనసాగుతూనేఉంది.. ఈవలసదారుల్లో కొంతమంది ప్రముఖ నాయకులుండగా, మరికొందరు మండల స్థాయిని లీడ్ చేసే బలం ఉన్న నాయకులుండగా, గ్రామస్థాయిలో కాస్త అటు ఇటుగా ఉన్న చోటా...మోటా నాయకులతో సహ వలసల బాట పట్టి పార్టీ లు మారుతున్నారు..... నాయకులు పార్టీలు మారుతున్నప్పటికి వారి వెంట కార్యకర్తలు వచ్చే పరిస్థితి కనిపించకపోవటంతో మారిన నాయకులు మల్ల గుల్లాలు పడుతునా న్నరని ప్రచారం జోరుగా జరుగుతుంది. ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటి చేస్తున్న వారు వచ్చిన వలసదారులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినప్పటికి వచ్చిన వారితో చేరిన పార్టీలో ఎంత లాభం వదిలిన పార్టీకి ఎంత నష్టం అనే విషయంపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి..... జిల్లాలో ఇప్పటికే భారీగా మార్పులు చేర్పులు చోటుచేసుకున్నాయి. కొంతమంది ముఖ్యనాయకులు ఆయా పార్టీల నాయకుల వైఖరితో పాటు స్థానిక నాయకుల మధ్య పొసగక విభేదాలు చోటుచేసుకున్న కారణంగా పార్టీ మారినట్లు బహిరంగ ప్రకటనలు చేస్తుండగా....మరికొంతమంది ఆయా పార్టీల్లో నాయకుని చుట్టు ఉన్న కోటరీతో ఇబ్బందులు తలెత్తి తట్టుకోలేక పార్టీ మారుతునా న్నమని పేర్కొనటం గమనార్హం...ఇది ఇలా ఉండగా అధికారం ఈసారి ఏ పార్టీకి దక్కుతుందోనన్న అనుమానంతో వాళ్లకున్న సమాచారంతో ముందు జాగ్రత్తగా వలసల బాట పడుతున్నారనే ప్రచారం జరుగు తుంది..స్థానికంగా ఉన్న పార్టీలలో వర్గపోరు, రాజకీయ ఆధిపత్యాలు కూడా వలసలకు, పార్టీ వీడేందుకు కారణాలవుతుండటంతో వీటి ప్రభావం తమ ఎన్నికలపై పడుతుండటంతో పోటిలో ఉన్న అభ్యర్థులకు తలనొప్పిగా మారిందనే చర్చ జరుగుతుంది. ఈ తతంగ మంతా అన్ని రాజకీయపార్టీలో జరుగుతుండటంతో ఆయా పార్టీల నాయకత్వం ఉన్న నాయకులను పార్టీ మారకుండ ఉండేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తు ఇతర పార్టీ నుంచి తమ పార్టీవైపు తీసుకొచ్చేందుకు గాలం వేస్తున్నారు. మొత్తానికి అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు సొంతంగా ఆలోచించుకుని కొన్ని బలమైన కారణాలతో పార్టీలను మారుతుండగా, మరి కొంతమంది మండలస్థాయిలో, గ్రామాల స్థాయిలో కొంచెం పట్టున్ననాయకులుగా గుర్తింపు పొందిన వారిని మాత్రం గాలం వేసి పార్టీలలోకి తీసుకుంటున్నారు. ఇలా గాలం వేసిన వారికి భవిష్యత్తులో వారికి నచ్చిన బలమైన హామీలను ఇచ్చి తమ పార్టీలోకి మార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా రోజుకొక రాజకీయ సిత్రం జిల్లా వ్యాప్తంగా ఏదో ఒక మండలంలో ఏదో ఒక గ్రామంలో ఏదో ఒక పార్టీలో కనిపిస్తుండటం విశేషం. పార్టీలు మారే నాయకుల వెంట ఎంతమంది జనం వస్తారో తెలియదు కాని ఈవలసల జోరు నిత్యకృత్యంగా మారింది. ఏరోజు ఏ నాయకుడు ఏ పార్టీలో ఉంటారో, ఏ పార్టీ నుంచి ఏ పా ర్టీకి మారుతారో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా ఈ ఎన్నికల రాజకీయ సిత్రాలను ఆసక్తి గమనిస్తున్నారనటంలో సందేహం లేదు....!

## దయన్న గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

*పాలకుర్తి, నవంబరు 18 ప్రభాతవార్త :*

పాలకుర్తి పట్టణకేంద్రంలో దయన్న గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలో బూత్ ఇన్‌చార్జి మండల సర్పంచ్ వీరమనేని యాకాంతరావు పాల్గొ న్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ ముందుకు సాగుతున్నారని, పార్టీ ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లు తున్నామ న్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్‌రెడ్డి, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- దయన్నగెలుపుకు దివ్యాంగులు ప్రచారంలో పెద్దసంఖ్యలో పాల్గొనాలి..:**

పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపుకోసం దయన్న దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. ప్రచారంలో ఆయా గ్రామాల్లోని దివ్యాంగులు పెద్దఎత్తున పాల్గొనాలని సంఘం కోరుతున్నట్లు తెలిపారు.

## కార్తిక మాస ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 26న నిర్వహించు కార్తీక పౌర్ణమి గిరిప్రదక్షిణ, లక్షదీపోత్స వం అఖండజ్యోతి దర్శనం కార్తీక మాస ఉత్స వాల వాల్‌పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వో కార్యాలయంలో ఈవీఎంల కేటాయింపు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శనివారం ఈవీఎంల కేటాయింపు ప్రక్రియ జనరల్ అబ్జర్వర్ కె.రాజ మణి, రిటర్నింగ్ అధికారి మురళీ కృష్ణలు అభ్యర్థుల సమక్షంలో నియోజక వర్గ పరిదిలోని 277పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల నిబంధనల ప్రకారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్స్ లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దబీరవల్లి మత్స్య శాఖ సహకార సంఘంలో భారీ అవినీతి

**అమాయక సభ్యులను మోసం చేసి గుత్తేదారులతో చేతులు కలిసిన మత్స్య శాఖ అధ్యక్షుడు**

**పంచాయతీకి సంవత్సరానికి 2, 3 లక్షలు కడుతున్నామంటూ నిధులు దాటవేత**

**గ్రామ మత్స్యశాఖ సహకార సంఘం నిధులు ఎవరి జేబులోకి వెళ్లుతున్నాయి?**

**మత్స్యశాఖ నిబంధనలకు విరుద్ధంగా సభ్యత్వాల నమోదు**

**అధికారుల పర్యవేక్షణ లోపమే అంటున్న స్థానికులు**

బోనకల్, నవంబర్ 18, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తుల వారికి జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ సంఘాలను ఏర్పాటు చేసి వారి జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆయా గ్రామా పరిధిలో గల మత్స్య శాఖ సంఘాలకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. కానీ కొంతమంది మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు దళారులతో కుమ్మక్కై ప్రభుత్వాన్ని మోసం చేస్తూ అమాయక సభ్యులను నిండా ముంచి అడ్డదారిలో ఆదాయం గడిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, మత్స్యకారుల అమాయకత్వం వారికి బాగా కలిసి వస్తుంది. సొసైటీలకు ఎంతోకొంత ముట్టజెప్పి గుట్టు చప్పుడు కాకుండా దళారీలతో కుమ్మక్కై తమ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు.

వివరాల్లోకి వెళ్లితే.. స్థానిక మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో శనివారం గ్రామ పరిధిలో గల చెరువులో మత్స్య శాఖ సహకార సంఘంలో మొత్తం 39 మంది సభ్యులు ఉండగా అందులో ఇద్దరు చనిపోవడం జరిగింది. ప్రస్తుతం 37 మంది సభ్యులతో సహకార సంఘం నడుస్తూ ఉంది. ఈ సంఘానికి అధ్యక్షుడిగా ఆకం శ్రీనివాసరావు, సదరు గుత్తేదారునితో కలిసి కొంతమంది బయట వ్యక్తులను తీసుకుని వచ్చి గ్రామ పరిధిలోని గల చెరువులో చేపలను పట్టిస్తున్నారని అదే గ్రామానికి చెందిన స్థానికులు తెలియజేశారు. వాస్తవానికి మత్స్య శాఖ నిబంధన మేరకు మత్స్యశాఖ సంఘం వారే చేపలు పట్టుకుని వాటిని విక్రయించి ఆదాయం పొందేందుకు ప్రభుత్వం వారికి 4 చక్రాలు, 2 చక్రాల వాహనాలతో పాటు చేపలను భద్రపరుచుకునేందుకు ఐస్ బాక్స్ లు, కంప్యూటర్ కాటాలను వారికి ఉచితంగా అందజేయడం జరిగింది. కానీ కొంతమంది సభ్యులు వాహనాలను అమ్ముకుని సంఘటనలు లేకపోలేదు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన చేప పిల్లలను వారే పెంచుకుని జీవనోపాధి పొందాల్సి ఉంది. కానీ పెద్దబీరవల్లి మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షుడు మాత్రం ఏకంగా చెరువును తీసుకుపోయి గుత్తేదారి చేతిలో పెట్టి అతని నుంచి ఆర్థికంగా లబ్ది పొందుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తునప్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం చెరువులను వాటి హక్కులను పంచాయతీలో విడదీసి మత్స్య శాఖ సహకార సంఘాలకు అప్పజెపుతూ జీఓ కూడా జారీ చేయడం జరిగింది. కానీ గత నాలుగేండ్లుగా పెద్దబీరవల్లి మత్స్యశాఖ సహకార సంఘం నుంచి ప్రతి సంవత్స రం రెండు నుంచి మూడు లక్షల వరకు గ్రామ పంచాయతీకి అందజేస్తున్నట్టు మత్స్య శాఖ సహకార సంఘంలో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న వారు కూడా సభ్యులుగా



ఉన్నారంటూ గుసగుసలు వినిపించగా మరి వారికి సభ్యత్వం ఏ విధంగా వచ్చి ఉంటుందని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ :**

పెద్దబీరపల్లి మత్స్య శాఖ సహకార సంఘం సభ్యులు ప్రతి సంవత్స రం పంచాయతీకి రెండు నుంచి మూడు లక్షలు చెల్లిస్తున్నట్టు వస్తున్న ఆరోపణలో ఎలాంటి నిజం లేదని చెరువులు గ్రామ పంచాయతీ నుంచి ఫిషరింగ్ అధికారుల పరిధిలోకి వెళ్లడంతో తాము వారి దగ్గర నుంచి ఏ విధమైన డబ్బులు వసూలు చేయడం లేదని వివరణ ఇచ్చారు.

**మత్స్య శాఖ జిల్లా అధికారి అంజనేయులు వివరణ :**

పెద్దబీరవల్లి మత్స్య పరిశ్రమ సహకార సంఘం సభ్యులు చేపలు పట్టకుండా బయట వ్యక్తులను తీసుకొచ్చి శాఖ అధ్యక్షుడు ఆకం శ్రీను, దళారులు వచ్చి చేపలు పడుతున్నారని తనకు కొంతమంది ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని, ఈ ఫిర్యాదుపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. తక్షణమే వారికి షోకాజ్ నోటీసులు పంపిస్తామని అంజనేయ స్వామి తెలిపారు.

## ఏడు కిలోల ఎండుగంజాయి 29 లీ.అక్రమ మద్యం స్వాధీనం



మధిర,నవంబర్18(ప్రభాతవార్త)

శనివారం మధిర రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో సుమారు 7కిలోల బరువు కలిగిన ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మధిర ఎక్సైజ్ సిఐ ఎం.ప్రసాద్ తెలిపారు.గంజాయి భువనేశ్వర్ నుండి ముంబాయి వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీల నిమిత్తం రైల్వేస్టేషన్‌కు చేరుకున్న క్రమంలో రైల్వేట్రాక్ ప్రాంతంలో కనిపించిన రెండు ప్యాక్‌చేసిన సంచులను పరిశీలించగా గంజాయి ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, మధిర ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని రామన్నపాలెం,నిదానపురం,చినబీరవల్లి,రామచంద్రాపురం,ఎర్రుపాలెం తదితర గ్రామాలలో అక్రమంగా అమ్మకాలు చేపడుతున్న దుకాణాలపై తనిఖీ లు నిర్వహించి సుమారు 29లీ. మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సంబంధిత దుకాణాల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న క్రమంలో నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా మద్యంను నిల్వచేసినా, అమ్మకాలు చేసినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సిఐ ప్రసాద్ తెలిపారు. ఈతనిఖీలలో ఎస్ఐలు ఎం. శర్వాణి, జి. చంద్రశేఖర్, పిసిలు షేక్‌రియాజ్,సిహెచ్. గోపి,గంగ,జ్యోతి ఉన్నారు.

## యాదాద్రిలో కార్తీకమాస విశేష పూజలతో భక్తుల కోలాహలం



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం కావడంతో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి సమీపంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ కొండపైన స్వామివారి ఆలయ మాడవీధుల్లో ఏర్పాటు చేసినటువంటి కార్తీక దీపాలు వెలిగిస్తూ కొండ కింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో పెద్ద సంఖ్యలో సత్యనారాయణ స్వామివారి వ్రతాలలో పాల్గొన్నారు. భక్తులు ఈ క్రమంలో ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతుండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కవలకుండా త్వరగా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా రూ.150 ప్రత్యేక దర్శనం క్యూ లైన్ ఇప్పటివరకు కొండపైన గల బస్సు వే దగ్గర నుండి ఉండేది శనివారం నుండి యాదాద్రి దేవస్థానం వారు భక్తుల సౌకర్యార్థం ఈ క్యూలైన్‌ని బాలాలయం సమీపంలో గల పాత ప్రోటోకాల్ ఆఫీస్ వద్ద నుంచి నేరుగా స్వామివారి ఆలయానికి చేరుకునే విధంగా భక్తులకు కొంత సౌకర్యవంతంగా ఉండే విధంగా క్యూలైన్ మార్చడం జరిగింది. ఇదేవిధంగా కొండపైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చిన్న చిన్న మార్పులు చేర్పులతో భక్తుల సౌకర్యార్థం యాదాద్రి దేవస్థానం వారు కార్తీకమాస ఏర్పాట్లు చేస్తున్నారు.



## కొనకండ్లకు అఖిలపక్ష నేతల నివాళి



కారేపల్లి,నవంబర్ 18, ప్రభాతవార్త :

కారేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బీఆర్ఎస్ నేత కొనకండ్ల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం జరిగిన సంతాప సభలో అఖిలపక్ష నేతలు చిత్రపటానికి పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. ఫౌండర్ ఆలయ ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాబి రామారావు, సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి ,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమ్లా నాయక్‌లు మాట్లాడుతూ.... ఆ పార్టీ రాజకీయ అనుభవం గల కొనకళ్ళ ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొని రాజకీయ జీవితం కొనసాగించారన్నారు. ప్రజా సమస్యలను ఎజెండాగా మార్చుకొని కారేపల్లి గ్రామ అభివృద్ధిలో విశేషంగా కృషి చేశారని కొనియాడారు. సమస్యల పరిష్కార క్రమంలో తన ఆరోగ్యం సహకరించకపోయిన సమస్యల సాధన కోసం ఆమరణ దీక్షలు చేపట్టిన వ్యక్తి అని అన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో ఆర్థిక పరంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్సా సనత్‌కుమార్, కోటి అప్పారావు, బానోతు రామ్మూర్తి, మండేపూడి సత్యనారాయణ, దుగ్గినేని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు రావూరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, హన్మకొండ రమేష్, నర్సింగ్ శ్రీనివాసరావు, ఆదప పుల్లారావు, భూక్యా కుమార్, ఎండి అనీఫ్, మర్సకట్ల రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచార రథం ఫ్లెక్సీ చించివేత

కామేపల్లి,నవంబర్ 18, ప్రభాతవార్త :



కామేపల్లి మండలం పింజరమడుగులో కాంగ్రెస్ ప్రచార రథం ఫ్లెక్సీని బీఆర్ఎస్‌కు చెందిన కార్యకర్త శనివారం చించారు. అ కాంగ్రెస్ నాయ కులు, కార్య కర్తల కథనం మేరకు ఇలా ఉన్నాయి. గ్రామంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రచారం చేస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి కోరం కనకయ్య ప్రచార రథం అక్కడే తిరుగుతుండడంతో బీఆర్ఎస్‌కు చెందిన కార్యకర్త ఫ్లెక్సీని చించి వేశారు. కాంగ్రెస్ నాయకులు సంఘటన వివరాలు పేర్కొంటూ ఫిర్యాదు చేయడంతో సీఐ బి తిరుపతిరెడ్డి, ఎస్ఐ పి ప్రవీణ్‌కుమార్ ఘటనా స్థలం చేరుకుని సదరు యువకుడిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు కేసును విచారిస్తున్నారు.

## ఆటో కార్మికులు బీఆర్ఎస్‌లో చేరిక

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో ఆలేరు నియోజకవర్గ వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్‌లో భారీ చేరికలు యాదగిరిగుట్ట పట్టణ ఆటో కార్మికులు సుమారు 300 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. బొమ్మలరామారం మండలం పెద్ద తండా నుంచి వందమంది, విశ్వబ్రాహ్మణ సంఘం నుండి 150 మంది, యాదగిరిగుట్ట మండలం చెల్లేరు గ్రామం నుండి 100 మంది, తుర్కపల్లి మండలం ఇబ్రహీం పురం గ్రామం నుండి 100 మంది, గుండాల మండలం సీతారాంపురం గ్రామం నుండి సుమారు 150 మంది ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తప్పకుండ ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రజలు స్వచ్ఛందంగా చేరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని ముచ్చటగా మూడోసారి గెలిపించుకోవాలని కోరుకొని పార్టీలో చేరుతూ తప్పకుండా తమవంతుగా కారు గుర్తుపై ఓటు వేసి ముచ్చటగా మూడోసారి గెలిపించుకుంటామని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ కూడా కారు గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు.

## నేరాలు-దారుణాలు

## లచ్చిరెడ్డికి ఎమ్మెల్యే కందాళ నివాళి



తిరుమలాయపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రాజారాం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కొప్పుల లచ్చిరెడ్డి (80) అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతూ ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం తెలుసుకున్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి రాజారం గ్రామానికి చేరుకుని లచ్చిరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కొప్పుల లచ్చిరెడ్డి కుటుంబంతో మాకు బంధుత్వం ఉందని ఆయన ఎంతో నిబద్ధత అందరితో కలగలిసిన మనస్తత్వం కలవాడని ఆయన మృతి చెందడం బాధాకర విషయమన్నారు. లచ్చిరెడ్డి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాణాల మదుసూదన్‌రెడ్డి, ఆలస్యం నాగేశ్వరరావు, వంచర్ల సత్యనారాయణరెడ్డి, ఏనుగుల శ్రీధర్, నీటి పారుదల శాఖ డీఈ భాణాల రమేష్‌రెడ్డి, ఎంపీటీసీ శంకర్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండుల రాజేంద్రప్రసాద్, మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, ప్రజాపంథా నాయకులు తిమ్మిడి హన్మంతరావు, అధికారులు పలు పార్టీల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## షేక్‌బాబు మృతి



బోనకల్, నవంబర్ 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన షేక్ బాబు శనివారం మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలియగానే డాక్టర్ కోటరాంబాబు రావినూతల గ్రామానికి చేరుకుని షేక్‌బాబు పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. షేక్ బాబు కుటుంబానికి డాక్టర్ కోట రాంబాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట ఉమ్మినేని కృష్ణ, గ్రామక అధ్యక్షుడు వట్టికుంట కృష్ణయ్య, చేబ్రోలు వెంకటేశ్వరరావు, చిలకా వెంకటేశ్వర్లు, చంద్రకిరణ్, బంధం తిరుపతిరావు, గణపవరపు వెంకటేశ్వర్లు, గుగులోత్ రాములు నాయక్, షేక్ కరీం ఉన్నారు.

## పశువులను ఢీ కొన్న ఆర్‌టిసి బస్ మూడు గేదెలు, ఒక దూడ, ఆవు మృతి

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:



భద్రాచలం నుండి జంగారెడ్డిగూడెం వెళ్తున్న ఆర్‌టిసి బస్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు పశువులను ఢీ కొట్టింది. జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన ప్యాసింజర్ బస్ భద్రాచలం రోడ్‌లోని రైస్‌మిల్ వద్ద రోడ్డుపైకి వచ్చిన పశువులను అదుపుతప్పి ఢీ కొట్టింది. దీంతో పట్టణానికి చెందిన రైతు చిన్నంశెట్టి గోపాలస్వామికి చెందిన 3గేదెలు, ఒక ఆవు, ఒక దూడ అక్కడికక్కడే చనిపోయాయి. వీటి మీతితో దాదాపు రూ.3లక్షల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోతున్నాడు.




## వరల్డ్ కప్‌లో ఇండియా గెలుపు కోరుతూ రామాలయంలో ప్రత్యేక పూజలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :




నెహ్రూ క్రికెట్ కప్ ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో అహ్మదాబాద్ వేదికగా ఆదివారం జరగనున్న వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ లో ఇండియా జట్టు ఆస్ట్రేలియాపై గెలుపొంది వరల్డ్ కప్ సాధించాలని కోరుతూ నెహ్రూ క్రికెట్ కప్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం భద్రాచలం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 11 కొబ్బరికాయలు కొట్టి భద్రాద్రి రామున్ని ఆరాధించారు. రామాలయం ముఖ్య అర్చకులు ఇండియా జట్టుకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా నెహ్రూ కప్ జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి మాట్లాడుతూ.. భారత జట్టు ఆస్ట్రేలియాపై అఖండ విజయం సాధించి, మూడవసారి వరల్డ్ కప్ సాధించాలని కోరుతూ భద్రాద్రి రామాలయంలో ప్రత్యేక పూజలు చేశామన్నారు. ఈ మ్యాచ్‌లో ఆద్యాంతం భారత జట్టుకు భద్రాద్రి రాముని దీవెనలు ఉండాలని, ప్రత్యేకంగా రామున్ని ఆరాధించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ జాతీయ స్థాయి టోర్నమెంటు నిర్వాహకులు మడిపల్లి నాగార్జున, గుమ్ములూరి శ్రీనివాసరావు, కుంచాల సదానందం, ప్రసాద్, రేపాక రామారావు, పాలెపు రామకృష్ణ, ఆదినారాయణ, రంజిత్ ఆనంద్, గూడూరు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవ సంబురాలు



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ శనివారంతో 12 వసంతాలు పూర్తి చేసుకొని 13వ వసంతంలోకి అడుగు పెడుతున్నా శుభ సందర్భంగా నేస్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి మాట్లాడుతూ.. ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ట్రస్ట్ అభివృద్ధికి సహకరించిన సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భవిష్యత్‌లో ప్రతి పేద వారికి విద్య, వైద్యం కొరకు సహాయం చేయడానికి ఎల్లవేళలా ముందుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, సెక్రటరీ ఇండ్ల వెంకట రాజేష్, సభ్యులు సంక సురేష్, బత్తుల రామ కొండారెడ్డి, పేరం రామిరెడ్డి, ఆవుల నాగార్జున, దుగ్గిరెడ్డి బాల నారాయణ రెడ్డి, బత్తుల కోటేశ్వరి, బత్తుల మల్లీశ్వరి, పేరం అరుణ, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

### -తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న విద్యార్థులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని, తల్లిదండ్రులను గౌరవించడం, పెద్దలను గౌరవించడం అలవాటుగా చేసుకోవాలని దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం. ఏ.వీ.రామారావు విద్యార్థులకు తెలిపారు. దుమ్ముగూడెం హెచ్.ఎస్‌లో పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం శనివారం జరిగింది. సమావేశానికి తల్లిదండ్రులతో వచ్చిన విద్యార్థులు ముందుగా తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి సమావేశ గదిలోకి తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం ఏ.వీ.రామారావు మాట్లాడుతూ .. విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకం చేయకూడదని, ఇంటిదగ్గర చదువుతున్నప్పుడు తల్లిదండ్రులు టీవీలు చూస్తూ ఉంటే పిల్లలు చదవలేరని, తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని, ప్రతి రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు



చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలచే సబ్జెక్టుల వారీగా చదివించారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. సైన్స్ ఫెయిర్‌పై అవగాహన కొరకు పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులను జిల్లా కేంద్రానికి పంపించామని, వారికి అక్కడ ప్రత్యేక సర్టిఫికేట్‌లు అందించడం జరిగిందని పాఠశాల హెచ్.ఎం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. పాఠశాలలో గణితం బోధించే ఉపాధ్యాయులు బదిలీపై వెళ్ళడంతో గణితం బోధించే ఉపాధ్యాయుడి కొరత ఉందని, దీనిపై డీఈవోకు వినతిపత్రం ఇచ్చామని సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సీ సభ్యులు శ్రీవిద్య, షేక్ హుస్సేన్అహ్మద్, సరిత, కొత్తూరి సీతారామారావు, నర్సింహారావు, ఉపాధ్యాయులు లక్ష్మన్, సత్యనారాయణ, మైఖేల్, రామకృష్ణ, శాస్త్రీ, రజిని, సరోజిని, కోటేశ్వరి, పలువురు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భీమవరంలో ఘనంగా జరిగింది. భద్రాచలం నుండి శ్రీరామప్రచార రథం శనివారం అక్కడకు చేరుకుని భక్తుల నడుమ శ్రీస్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ముందుగా శ్రీరామప్రచార రథానికి రామభక్తులు నీరాజనం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో శ్రీసీతారాములను ఆశీనులను చేసి కళ్యాణ తంతును ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రాశస్త్యాన్ని కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు వివరించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్రధారణ, శుభ ముహూర్తం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనంతో కళ్యాణ తంతు ముగిసింది. ఈ సందర్భంగా వందలాది మంది భక్తజనం శ్రీస్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం పరిరక్షణకు యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి

### -సీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన

చర్ల, ప్రభాతవార్త :



ప్రజాస్వామ్యం పరిరక్షించు కోవడానికి యువత నడుం బిగించి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని సీప్ ఆధ్వర్యంలో ఓటు వినియోగంపై యువతకు అవగాహన కల్పించారు. చర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు హక్కు వినియోగ అవగాహనపై నోడల్ అధికారి పీ.సమ్మయ్య సహాయక నోడల్ అధికారి సీ.హెచ్.వీరాజు విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడుతూ .. ఓటు హక్కు ఉన్న యువకులు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కు సద్వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని వారికి వివరించారు. దేశ భవిష్యత్తును పరిరక్షించేందుకు ఓటు ఎంతో అమూల్యమైందని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి ఓటుతోనే బుద్ధి చెప్పాలి

### -ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ స్థాయిలో కాంగ్రెస్ నాయకులు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓటుతోనే బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజలను కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భద్రాచల ప్రజల సమస్యలపై ఏనాడూ స్పందించని పార్టీ ఏదైనా ఉంది అంటే బీఆర్ఎస్ పార్టీ అని, భద్రాచల ప్రజలకు మాయ మాటలు చెప్పడం బూటకపు హామీలు ఇవ్వడం తప్ప చేసిందేమీ లేదని, కనీసం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు తేకుండా భద్రాచల నియోజకవర్గ ప్రజల ఆత్మ అభిమానంపై బీఆర్ఎస్ పార్టీ దెబ్బ కొట్టిందన్నారు. భద్రాచల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టి డబ్బు అధికారాన్ని కాదనుకొని భద్రాచల ప్రజల నమ్మకమే నాకు ముఖ్యం అని ప్రతిపక్షంలో నిలిచిన నాయకుడు పొదెం వీరయ్య అని, కనుక విలువలు కలిగిన విలువైన నాయకుడిని అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, టీడీపీ నాయకులు, భద్రాచలం పట్టణ అధ్యక్షులు సరేల నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరియాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తరుణ్ మిత్ర, అడబాల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుధీర్ కుమార్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్, యేసు రెడ్డి, శ్యాము, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాసమల్ల రాము, మహిళ నాయకులు జయ, జానకి, యువజన నాయకులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం అర్చకస్వామి అమరవాది గోపాలకృష్ణమాచార్యులు కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ పరిపాలననే శ్రీరామ రక్ష



- మూడవసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తా
- తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి గాధరి కిషోర్
- వ్యవసాయ రంగాన్ని పండుగలా మార్చిన ఘనత కేసిఆర్‌దే
- రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

**మోత్కూరు, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ పరిపాలించడమే శ్రీరామ రక్షా అని అలాంటి నాయకుడి చేతిలో తెలంగాణ రాష్ట్రం ఉంటేనే నియోజకవర్గాన్ని కూడా మరింత అభివృద్ధి చేసుకోవచ్చునని తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాధరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మోత్కూరు మండలం అనాజిపురం, బుజిలాపురం, కొండగడప, పాటిమట్ల, పొడిచేడు గ్రామాలలో తుంగతుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గాధరి కిషోర్‌కుమార్ విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ .. రెండుసార్లు అవకాశం ఇస్తేనే రాష్ట్రాన్ని కేసిఆర్ నియోజకవర్గాన్ని నేను అభివృద్ధి చేశానని, మూడవ సారి అవకాశం ఇస్తే కేసిఆర్ నాయకత్వంలో మరింతగా అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రైతు బంధును రూ.16వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని, మహిళలకు నెలకు రూ.3వేల చొప్పున అందించనున్నామని, గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం తగ్గించకుండా సబ్సీడితో రూ.400లకే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో తుంగతుర్తి మండలాన్ని దళిత రాష్ట్ర పైలట్ ప్రాజెక్టుగా స్వీకరించి దళితులందరికి రైతు బంధు అందించామని, అలాగనే నియోజకవర్గంలోని దళితులందరికి దళిత బంధు ఇప్పిస్తానని, దశల వారీగా గృహలక్ష్మి, బీసీ బంధు వంటి సంక్షేమ వధ్‌కాలన్నింటిని కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ భువనగిరి జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణ మాట్లాడుతూ .. వ్యవసాయ రంగాన్ని పండుగలా మార్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని, రైతులకు ఉచిత కరెంటు ఇచ్చి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పెట్టిన కేసిఆర్‌కు మూడవ సారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. పొడిచేడు, కొండగడప, బుజిలాపురం, పాటిమట్ల గ్రామాలలో మహిళలు కోలాటాలతో డప్పు నృత్యాలతో బీఆర్ఎసన ఎమ్మెల్యే అభ్యర్థి గాధరి కిషోర్‌కుమార్‌కు ఘనస్వాగం పలికారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపీపపీ రచ్చ కల్పనా లక్ష్మి, నరసింహారెడ్డి, జడ్పీటీసీ గొరిపెల్లి శారద సంతోష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, నియోజకవర్గ ఇంచార్జ ధర్మేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, చిప్పలపల్లి మహేందర్‌నాథ్, మున్సిపల్ అధ్యక్షుడు కళ్యాణ్‌చక్రవర్తి, అనాజిపురం, పాటిమట్ల, పొడిచేడు సర్పంచ్‌లుపేలపూడి మధు, యాదమ్మ, లక్ష్మయ్య, మాజీ జడ్పీటీసీ విజయలక్ష్మి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, పైళ్ళ దయాకర్‌రెడ్డి, పద్మారెడ్డి, మర్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## నిబంధనలకు లోబడి అభ్యర్థులు ప్రచారం, ఖర్చు చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త



ఎన్నికల సంఘం నిర్ధేశించిన విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారం, ఖర్చు చేసుకోవాలని ఎన్నికలవ్యయ పరిశీలకులు ప్రమోద్‌కుమార్ ఐఆర్ఎస్ అన్నారు. హుజూర్‌నగర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు శనివారం వరకు నిర్వహించిన ఎన్నికల ప్రచారాల ఖర్చు, వివరాలను పరిశీలించారు. అభ్యర్థులు తమ ఖర్చులను ఒక సంబంధిత రిజిస్టర్‌లో విధిగా నమోదు చేయాలని సూచించారు. అలాగే అభ్యర్థులపై ఏమైనా క్రిమినల్ కేసులు ఉంటే పత్రికల్లో, టివిల్లో మూడుసార్లు వాటిని గురించిన వివరాలు తప్పనిసరిగా ప్రచురణ చేసి ప్రజలకు తెలియజేయా లన్నారు. వాటికి సంబంధించిన పత్రిక, వీడియో క్లిప్పింగ్‌లు రిటర్నింగ్ అధికారికి అందజేయాలన్నారు. అనంతరం పోటీ అభ్యర్థుల కార్యాలయాల పరిశీ లనకు వెళ్లి సిపిఎం, కాం గ్రెస్ పార్టీ కార్యాలయాలను తనిఖీ చేశారు. రిటర్నింగ్ అధికారి జగదీశ వ్వర్‌రెడ్డి, సహాయక వ్యయ పరిశీలకులు బి.కృష్ణ, పార్టీ అభ్యర్థుల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల భద్రత పరిశీలించిన ఎస్పీ



**సూర్యాపేటక్రైం, నవంబర్ 18, ప్రభాతవార్త:** జిల్లా వ్యవసాయ మార్కెట్ గోదాంలలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల, కౌంటింగ్ కేంద్రాల భద్రతను ఎస్పీ రాహుల్‌హెగ్డే శనివారం రిటర్నింగ్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో కలిపి పరిశీలించారు. నిబంధనల ప్రకారం బారికేడ్‌లు ఏర్పాటు చేస్తున్నామని, అదికారుల పర్యవేక్షణలో పూర్తి రక్షణ బందోబస్తు ఉంటుందని తెలిపారు. నిబంధనల మేరకు కేంద్ర బలగాల ఆర్మ్‌డ్ టీమ్‌లను విధుల్లో ఉంచాం అని ఎస్పీ తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకున్నాం అని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీరబ్రంహచారి, డీఎస్పీలు నాగభూషణం, రవి, తాసిల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేస్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ మహేస్, స్థానిక సీఐలు ఉన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

### కేంద్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సీఎన్ మహేశ్వరం



**భువనగిరి ప్రభాతవార్త :** పారదర్శకంగా నిర్వహించబడే ఎన్నికలలో మైకో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కేంద్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సి.ఎన్.మహేశ్వరన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేటు కార్యాలయంలోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు జరిగిన శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మైక్రో అబ్జర్వర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగే ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమని, పోలింగ్ కేంద్రాలలో ప్రతి అంశాన్ని పరిశీలించాలని, పోలింగ్ ప్రారంభం నుండి ముగింపు వరకు అన్ని సంగటనలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ.. భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణ కోసం బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ శాఖలకు చెందిన 197 మందిని మైక్రో అబ్జర్వర్లుగా నియమించడం జరిగిందని, శిక్షణ తరువాత మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని, తమ నివేదికలను సకాలంఓల జనరల్ అబ్జర్వర్‌కు సమర్పించాలని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు జనరల్ అబ్జర్వర్‌కు కళ్ళు, చెవుల వంటి వారని, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రతి దశలో నిర్ణయాత్మకంగా ఉంటుందని, మాక్ పోలింగ్ పరిశీలించాలని, పోలింగ్‌కు 90 నిమిషాల ముందు మాకన పోలింగ్ సకాలంఓల జరిగేలా చూడాలని, అభ్యర్థికి ఒక పోలింగ్ ఎజెంటును మాత్రమే అనుమతించాలని, ఓటర్లు వరుస క్రమంలో వెళ్లి ఓటు వేసేలా చూడాలని, పోలింగ్ కేంద్రంలో వంద మీటర్లలోపు ఎలాంటి ప్రచార కార్యక్రమాలు జరగకుండా చూడాలని, దివ్యాంగ ఓటర్లు నిబంధనల ప్రకారం ఓటు వేసేలా చూడాలని, టెండరు ఓటింగ్ పట్ల నిబంధనలు పాటించేలా చూడాలని, ఉదయం పోలింగ్ ప్రారంభం అయినప్పటి నుండి సాయంత్రం పోలింగ్ అయిపోయి సీల్ అయ్యేంతవరకు జరిగే పనులకు చెక్ లిస్ట్ రూపంలో జనరల్ అబ్జర్వర్‌కు అందించాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ నిర్వహనలో మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆలేరు రిటర్నింగ్ అధికారి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా లీడ్ మేనేజరు రామకృష్ణ, జిల్లా లెవెల్ మాస్టర్ ట్రైనర్ హరినాధ రెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.





## ఈవిఎంల ర్యాండమైజేషన్‌పై అవగాహన




**దేవరకొండ,18నవంబర్,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఈవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ 2023కు సంబందించి పూర్తి అవగాహన కల్పించామని ఎన్నికల పరిశీలకులు ఆర్.కర్ణన్ అన్నారు. శనివారం పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ,ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు ,ఎన్నికల సిబ్బంది సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.నియోజకవర్గానికి కేటాయించిన ఈవిఎంలు , వివి ప్యాట్లు , ఇతర సామగ్రిని పోలీస్ భద్రతల నడుమ వివిద గ్రామాలకు తరలించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# సంపూర్ణ అభివృద్ధి చెందాలంటే నాకే అవకాశం ఇవ్వండి

## పెద్దికి బ్రహ్మరథం పడుతున్న పట్టణ ప్రజలు

*నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణం సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే మరొక అవకాశం తనకే ఇవ్వాలని అలాగయితేనే పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని బిఆర్ఎస్‌ద ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన పట్టణంలోని 4, 5, 6 మరికొన్ని వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు పెద్దికి డప్పు చప్పుల్లు బతుకమ్మలు, నృత్యాలతో స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశాలలో పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ప్రజలు అవకాశం కల్పించిన ఐదేండ్ల కాలంలో రెండున్నరేండ్లు కరోనా కష్టమే వచ్చిందని మిగతా రెండేళ్లలో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో సుమారు 250 కోట్లు నిధులు మంజూరి చేయించానన్నారు. డివైడర్ సెంట్రల్ లైటింగ్, ఫుట్‌పాత్‌ల పనులు పూర్తి చేశానని పాఖాల ఆడిటోరియం మాడల్



మార్కెట్, జంక్షన్‌ల అభివృద్ధి ఆసుపత్రుల అభివృద్ధి కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం సమవేశాల నిర్వా హణ కోసం ప్రత్యేక భవనాలు నిర్మించానన్నారు. పట్టణ మంతా బగీరథ పథకంతో ఇంటగింటికి కనెక్షన్ ఇప్పించామని అదేవిధంగా ఇంటింటికి గ్యాస్ కనెక్షన్, పట్టణంలోని పలు వీధులలో సీసీ రోడ్ల నిర్మాణం, సైడు కాల్వల నిర్మాణం చేపట్టానన్నారు. ఇంకా ఎంతో అభివృద్ధి జరిగిప్పటికి ఇంకా కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలనే దిశగా ఒక విజన్‌తో ముందుకు పోతున్నానన్నారు. త్రాగునీటితో ఇబ్బందులు లేకుండా చేశానన్నారు. జిల్లా స్థాయి ఆసుపత్రి నిర్మాణంతో పాటు బస్తీ దావఖానలను నిర్మించానన్నారు. పట్టణానికి ఆనుకొని ఉన్న సర్వాపురం, ద్వారకపేట, కాకతీయనగర్ కాలనీల అభివృద్ధితో పాటు ఈ గ్రామాల శివారులో ఉన్న పంట పొలాలకు గోదారి జలాలను రప్పించా నన్నారు. కరోనా కష్టకాలంలో పట్టణ ప్రజలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా తన సొంత ఖర్చులతో ఐసోలేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి సుమారు 900మందికి వైద్య సేవలు అందించానన్నారు.

నియోజకవర్గంలోని ఆరు మండలాల అభివృద్ధితో పాటు నర్సంపేట పట్టణాభివృద్ధిపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టానన్నారు. రాభోయే రోజుల్లో అభివృద్ధే ద్యేయంగా ముందుకు సాగేందుకు కార్యచరణ ఏర్పాటు చేసుకున్నాన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే అభివృద్ధి జరగాలంటే మిగిలిపోయిన పనులు



పూర్తి కావాలంటే అది నాతోనే సాధ్యపడుతుందని మరోసారి మీ బిడ్డగా ఆశీర్వదించి రెండోసారి అవకాశం కల్పించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల మాటలను పట్టించుకోకుండా మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి సాధ్య పడుతుం దన్నారు. మరోసారి కేసిఆర్ సీఎం హైట్రిక్ కొట్టడం ఖాయమని నేను రెండోసారి గెలవడం తధ్యమని బిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ ముగినాల వెంకటరెడ్డి, టిఆర్ఎస్‌ద పట్టణాధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్, నాయకులు, రాయిడి రవీంద ర్‌రెడ్డి, నల్లా మనోహర్‌రెడ్డి, గోనె యువరాజు, రాణాప్రతాప్‌రెడ్డి, శీలం రాంబాబు, రాయిడి దుశ్యంత్‌రెడ్డి, గొడిశాల అనిల్, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బండి ప్రవీణ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, క్లస్టర్ ఇంచార్జులు పాల్గొన్నారు.

# ప్రతి గడపలో సంక్షేమం ప్రతి ఊరిలో అభివృద్ధి

## అందరివాడు 'ఆరూరి' కావాలా.. .పేదోళ్లను పొట్టన పెట్టుకున్న నాగరాజు కావాలా... ఆపద సంపదలో ఉన్న నన్ను మూడోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి... డప్పుచప్పుళ్ల నడుమ బతుకమ్మలు,మహిళల కోలాటాలతో ఆరూరికి ఘన స్వాగతం

*ఐనవోలు,నవంబర్18,ప్రభాతవార్త*

గడిచిన పదేళ్లలో మీ కష్టసుఖాల్లో,ఆపద సంపదలో,చావు బతుకుల్లో,పండుగ పబ్బంలో అందరివాడై అన్నిట్లో మీ ముందున్న అరూరి రమేష్ కావాలా...నక్సలైట్ పేర పేదోళ్లను ఎన్‌కౌంటర్ చేసి రక్తం చిందించి పొట్టన పెట్టుకున్న రక్త చరిత్ర కలిగిన వ్యక్తి నాగరాజు



కావాలా...ప్రజలు ఆలోచించాలని వర్దన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధి అరూరి రమేష్ అన్నారు.శనివారం మండలంలోని నర్సింహులగూడెం,ముల్కలగూడెం,కొండపర్తి,వనమాలకనపర్తి,ఉడుతగూడెం,లింగమోరిగూడెం,రాంనగర్,ఒంటిమామిడిపల్లి గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. గ్రామ గ్రామాన డప్పుచప్పుళ్ల నడుమ బతు



కమ్మలు, మహిళల కోలాటాలతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్‌కి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాబై ఏళ్ల పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు కానీ ఇప్పుడు మళ్లీ ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని రూపురేఖలు మారుస్తామని మాయమాటలు చెప్తున్నారని నమ్మి మోసపోతే గోస పడతారన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలతో మాయమాటలు చెప్పి కర్ణాటక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే అక్కడి ప్రజలు గోస పడుతూ ఏ విధంగా చెప్తున్నారో చూస్తున్నా రన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మేనిఫెస్టోతో పాటు ప్రకటించని పథకాలను సైతం అమలు చేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొని యాడారు. మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబీమా తరహాలోనే భూమిలేని పేదలకు రూ.5లక్షల కేసీఆర్ బీమా, సన్న బియ్యం, రూ.4వందలకే గ్యాస్ సి లండర్, రూ.15లక్షల ఆరోగ్య భరోసా,సౌభాగ్య లక్ష్మి పేర 57 సంవత్సరాలలోపు ఉన్న మహిళలకు రూ.3వేలు, ఎస్సీ,బీసీ,ఎస్టీ పేదలపై ఉన్న అసైన్డ్ భూములను పట్టా చేసి పాసుపుస్తకం ఇచ్చి అమ్మకం,కొనుగోలు చేసుకునే విధంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అలాగే గృహ నిర్మాణం కోసం రూ.3లక్షలు,ఇ ంటి సల్దంలేని వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. కష్టసుఖాల్లో ఉన్న నన్ను ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు,జిల్లా రైతు బంధు కో-ఆర్డినేటర్ ఎల్లావుల లలితయాదవ్, వైస్ ఎంపీపీ తంపుల మోహన్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్,నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్,మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలీ,మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య, నందనం,దర్గా సొసైటీ వైస్ చైర్మన్లు తక్కలపల్లి చందర్ రావు, బాబు,సర్పంచ్‌లు కట్కూరి రాజమణి బెన్‌సన్,సునిత,పోలేపాక స్వర్ణరవి, బరిగెల ఆరోగ్యం,మారపల్లి వెంకట్‌రెడ్డి, బోయినపలి శ్రీనివాస్ రావు,ఎంపీటీసీలు పోలేపల్లి సరిత శంకర్‌రెడ్డి, మెరుగు రాజేందర్, దామెర అనుష అనిల్, కడ్డూరి రాజు, మండల నాయకులు మజ్జిగ జైపాల్,దుప్పెల్లి కొమురయ్య, విజయ భాస్కర్,పల్లకొండ సురేష్,గూబ అరుణ కుమార్, అబా ్బస్‌అలీ,బరిగెల సదానందం, రాఘవులు, మాజీ సర్పంచ్ ఆడెపు ద య ా క ం , ఉపసర్పంచ్‌లు,వార్డుసభ్యులు,ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొ న్నారు.

# నేడు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

*పరకాల, నవంబర్ 18, ప్రభాతవార్త*



పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరకాల మున్సిపల్ పరిధిలో ప్రచారం నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పట్టణంలోని వార్డుల్లో ఇంటింటి ప్రచారం,ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొననున్నట్లు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో పట్టణంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీను పిలుపునిచ్చారు.

# ఘనంగా కార్తీక మాసం పూజలు

*పరకాల, నవంబర్ 18, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలోని భవానీ సమేత కుంకుమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం పూజలు శనివారం వేకువ జాము నుంచి ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు కోమల్లపల్లి సంపత్ కుమార్ శర్మ విశేష పూజలు నిర్వహించారు.ఈ అభిషేకంలో ఆలయ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు,ఆలయ ఈవో,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మహా అన్నదాన కార్యక్రమం..**

పట్టణంలోని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో శనివారం మహా అన్నదానం కార్యక్రమం జరిగింది.పట్టణానికి చెందిన డీజీ యోధ అధినేత కొక్కిరాల దీప్తి రాకేష్ రావు దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం భక్తుల కోసం నూక రమ్య సతీష్ ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం శివ కేశవులకు ప్రతికమన్నారు.కార్తీక మాసం విశేషమైందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, ఇంగిలి వీరేష్ రావు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

*నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*



ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియో గించు కోవాలని రాష్ట్ర కన్స్యూమర్ రాష్ట్ర కార్య దర్శి గిరగాని సుదర్శన్ గౌడ్ అన్నారు. శనివారం నర్స ంపేట పట్టణం లోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య మరియు కన్స్యూమర్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కరపత్రాలను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ రాంరాజ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కన్స్యూమర్ రాష్ట్ర కార్యదర్శి,స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్,కళాశాల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రిసోర్స్ పర్సన్‌గా హాజరైన బోనగాని రవీందర్ మాట్లాడుతూ ఓటు అనే వజ్రాయుధంతో రాష్ట్రానికి మంచి సుపరిపాలన అందించే నీతి నిజాయితీ గల స్వచ్ఛమైన పరిపాలన అందించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు స్వేచ్ఛగా నిర్భయంగా తమ ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి రాష్ట్రానికి మంచి నాయకులను అందించాలని కోరారు.అనంతరం కళాశాల సిబ్బంది, కళాశాల బాలికలచే ఓటరు చైతన్య కరపత్రాలను అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్, స్వేచ్ఛ శ్రీసంస్థ నిర్వాహకురాలు మైస వసంత, కళాశాల ప్రిన్సిపాల్ రాంరాజ్, లెక్చరర్లు రవీందర్, శ్రీనివాస్, ప్రవీణ్, సురేష్, మధు, రాజకుమార్, రాకేష్, మరియు కళాశాల బాలికలు పాల్గొన్నారు.

# మృతిచెందిన ఆంబోతుకు అంత్యక్రియలు

**- విషాదంలో గ్రామస్తులు**

*చంద్రుగొండ, నవంబర్ 18 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ మండలంలోని మంగయ్యబంజర్ గ్రామంలో శుక్రవారం రాత్రి అదే గ్రామానికి చెందిన ఆంబోతు ఇస్లావత్ పెద్దరాయుడు అనే రైతు ఇంటి వద్ద మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... మండలంలోని గానుగపాడు గ్రామానికి చెందిన కుంజా కన్నయ్య జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు గత 15 సంవత్సరాల క్రితం గ్రామంలోని ఆంబోతు లేకపోవడంతో కన్నయ్య గుర్తుగా ఓ లేగదూడను వదిలారు. అదే గ్రామానికి ఆనుకొని ఉన్న మంగయ్య బంజర్ గ్రామానికి చేరుకొని ఉంటూ జీవిస్తుంది. ఆరోగ్య రీత్యా శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో గ్రామంలోని ఇస్లావత్ పెదనద రాయుడు అనే రైతు ఇంటి వద్ద తుదిశ్వాస విడిచినట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం ఉదయాన్నే గ్రామంలోని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా మృతి చెందిన ఆంబోతును ట్రాక్టర్‌పై ఊరేగింపుగా మేళతాళాలు, డీజే సౌండ్లతో ఊరేగింపు చేస్తూ గ్రామంలోని మహిళలందరూ భక్తి శ్రద్ధలతో బిందెలతో నీళ్ల పోసి కొబ్బరికాయలు కొట్టి పసుపు కుంకుమ చల్లి ప్రత్యేక పూజలు చేశారు. ఆ ఆంబోతు గ్రామంలోని ఉండటం వల్ల ఎంతో కలిసొస్తుందంటూ పంటచేలలో తిరుగుతూ మేస్తున్న పంట చేలు పుష్కలంగా పంటలు పండుతాయని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పంటలు సరిగా పండకపోయినా మంగయ్య బంజర్‌లో మాత్రం పంటలు పుష్కలంగా పండేయంటూ చెప్తున్నారు. ఏదిఏమైనా సరే ఆంబోతు చనిపోవడం బాధాకరమంటూ కన్నీటి పర్యంతమయ్యారు. అందరూ కలిసి అంత్యక్రియలు జరిపించారు.



## జూలూరుపాడు మార్కెట్ యార్డును శాశ్వత మార్కెట్‌గా ప్రకటించాలి

**- మార్కెట్ సమస్యలపై ఎమ్మెల్యే అభ్యర్థులు స్పష్టమైన హామీలు ఇవ్వాలి**

*జూలూరుపాడు, నవంబర్ 18 - ప్రభాతవార్త:*



జూలూరుపాడు ఉప మార్కెట్‌ను ఏన్కూరు మార్కెట్ యార్డు నుంచి వడగొట్టి శాశ్వత మార్కెట్ యార్డుగా ప్రకటించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం జూలూరుపాడు ఉప మార్కెట్ యార్డులో కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలూరుపాడులో ప్రతీ ఉప మార్కెట్ రెండవ గుంటూరు మార్కెట్‌గా ప్రసిద్ధి చెందిందని, ఏన్కూరు మార్కెట్‌కు అనుసంధానంగా ఉండటం మూలంగా ఇక్కడ ఎటువంటి సౌకర్యాల్ని ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం సరైంది కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, లింగాల వీరభద్రం, పప్పుల జాను, పోతురాజు బోడయ్య, ఇల్లంగి సుందర్‌రావు, భాస్కరరావు, ఇసాక్, మందా లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

*ములకలపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను నియోజకవర్గ నోడల్ అధికారి ఎస్.రామం శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మిగిలి ఉన్న పనులను 21వ తేదీనాటికి పూర్తిచేయాలని పోలింగ్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట సంబంధిత సెక్టార్ అధికారులు, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో లక్ష్మయ్య, సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై వ్యవసాయ కూలీలకు అవగాహన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలపై వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన కల్పించారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని అడవిరామవరం, పెద్దఆర్లగూడెం, భీమవరం, కోయనర్సాపురం, మారాయిగూడెం, జడ్.వీరభద్రాపురం, మంగువాయిబాడువా తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపు కోసం ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరి కోతలు కోస్తున్న వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కౌలు రైతులకు ప్రతి ఏటా రూ.15వేలు, రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ప్రతి ఏటా రూ.12వేలు, వరి పంటకు క్వింటాకు రూ.500లు బోనస్ కల్పిస్తుందని, వచ్చే ఎన్నికల్లో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్యను గెలిపించాలని వ్యవసాయ కూలీలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, శిరపు అప్పలరెడ్డి, జువ్వాల వేమనరెడ్డి, లంకా శివ, కనుబుద్ధి దేవా, సోడి చంటి, లంకా రాంప్రసాద్, డింగి సందీప్‌రెడ్డి, లంకా సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఓటర్‌కు స్లిపులు చేరేలా చూడాలి

**ఎంపిఓ వెంకటేశ్వరరావు**

*పినపాక, నవంబర్ 18, ప్రభాతవార్త*



బిఎల్‌ఓలు బాధ్యతాయుతంగా పని చేస్తూ ఓటర్ స్లిప్పులను ప్రతి ఓటరకు అందేలా పంపిణీ చేయాలని ఎంపిఓ వెంకటేశ్వరరావు అన్నారు బిఎల్‌ఓలతో కలిసి శనివారం మండల కేంద్రంలో ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతిఒక్క ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేశామన్నారు. ఓటరు స్లిప్పులో పోలింగ్ బూత్ పేరు, క్రమసంఖ్య, పార్టీ వివరాలు ఉంటాయన్నారు. ఓటరు సమాచార స్లిప్ గురించి ఓటర్లకు బిఎల్‌ఓలు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికి తిరిగి ఓటరు స్లిప్‌తో పాటు ఓటర్ గైడ్, విజిల యాప్‌పై రూపొందించిన కరపత్రాన్ని అందిస్తున్నట్టుగా తెలిపారు. బిఎల్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## టిజేఎస్ నియోజకవర్గ ఇన్చార్జిగా దర్గయ్య నాయక్

*రాయపర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త*

తెలంగాణ జన సమితి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జిగా మండలానికి చెందిన భూక్యా దర్గయ్య నాయక్ శనివారం నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని టీజేఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు డోలి సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్నారు.

## ఎటువంటి చర్చ, తీర్మానాలు లేకుండా ముగిసిన పర్వతగిరి మండల సర్వసభ్య సమావేశం

*పర్వతగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి లునావత్ కమల అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి చర్చ, తీర్మానాలు లేకుండా ముగించారు. అధికారులు తమ శాఖల ముఖ్య నివేదికలను ప్రజా ప్రతినిధులు ముందు ఉంచారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఎంపిటిసిలు బొట్ల మహేంద్ర, మట్టపల్లి లావణ్య, భూక్య భాస్కర్, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*కొత్తగూడెం, నవంబర్ 18 - ప్రభాతవార్త:*



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు అనగా చుంచుపల్లి మండలంలోని పెనగడప, చుంచుపల్లి, రాంపురం గ్రామాల్లో, సుజాతనగర్ మండలంలోని సుజాతనగర్, సింగభూపాలెం, వేపలగడ్డ, గరీబ్‌పేట, లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ, హేమచంద్రాపురం, అనిశెట్టిపల్లి, రేగళ్ల తదితర గ్రామాల్లో మొత్తం 11 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ సెక్రటరీ మాట్లాడుతూ... రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేయడమే లక్ష్యంగా ఈ కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఏ రకం ధాన్యానికి రూ.2203, సీ రకం ధాన్యానికి రూ.2183గా ఉంటుందని, రైతులందరి ముందుగా ధాన్యం ఆరబెట్టుకొని తేమ శాతం 17 వచ్చిన తర్వాత ఏఈవో నుంచి టోకెన్ తీసుకొని కొనుగోలు కేంద్రాలకు రావాలని సూచించారు. ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌పుస్తకం జిరాక్సు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్సు, ఫోన్ నంబర్ తీసుకొని రావాలని సూచించారు.

## కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 18 - ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ బలపరుస్తున్న కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. గడపగడపకు టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళకు రూ.3 వేలు సాయం, గ్యాస్ సిలిండర్ రూ.400కే కావాలంటే బీఆర్ఎస్ రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమ, రజిని, రాధిక, శైలజ, శ్రీలత, మేఘన, సుభద్ర, సీతమ్మ, సరోజిని, రాణి, ఉమ, జ్యోతి, లక్ష్మీ, దేవి, పావని, నళిని, నాగమణి, విజయ, అహ్మద్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, కొండలరావు, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# పనిచేసిన వారిని ఆదరించండి





**- కారుకు ఓటేసి అభివృద్ధికి సహకరించండి**

**- కపట నాటకాలు కల్లబొల్లి మాటలకు మోసపోకండి**

**- కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం**

**- నేను చేసిన అభివృద్దే మళ్లీ గెలిపిస్తుంది... ఎమ్మెల్యే వనమా ధీమా**

**- గ్రామ గ్రామాన బీఆర్ఎస్‌కు జై కొడుతున్న ప్రజలు**

చుంచుపల్లి, నవంబర్ 18 – ప్రభాతవార్త:

కేసీఆర్ చల్లని పాలనలోనే ప్రజలకు పాటు రాష్ట్రం నేడు సుభిక్షంగా ఉందని పనిచేసిన వారిని ఆదరించాలని కారుకు ఓటేసి అభివృద్ధికి సహకరించాలని కపట నాటకాలు కల్లబొల్లి మాటలతో ఓట్ల కోసం వచ్చే వారి వలలో పడి మోసపోవద్దని వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని విద్యానగర్, రాంనగర్, బాబూక్యాంప్, ఎన్‌కేనగర్, రామాంజనేయ కాలనీలలో వనమా పార్టీ శ్రేణులతో కలిసి విస్త్రతంగా ప్రచారం చేశారు. తొలుత వనమా వెంకటేశ్వరరావు విద్యానగర్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రోడ్‌షో నిర్వహించగా భారీ ఎత్తున ప్రజల హాజరై ఆయనకు బ్రహ్మరథం పట్టారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో కార్యకర్తలు, నాయకులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల నుంచి వనమాకు పెద్ద ఎత్తున మద్దతు లభించిందని, ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం దశాబ్దాలుగా కృషి చేశానని, ప్రజలు నేను చేసిన అభివృద్ధిని చూసే మరోసారి ఆదరించేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధిజరగాలంటే తనను ఆశీర్వదిస్తే గెలిపిస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని అన్నారు. ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కారర్యక్రమంలో ఎడవల్లి కృష్ణ, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, పార్టీ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, ఎంపీపీ బదావత్ శాంతి,ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కొత్తగూడెంలో కేటీఆర్ రోడ్ షో

కొత్తగూడెం, నవంబర్ 18 – ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం మద్యాహ్నం ఒంటిగంటకు కొత్తగూడెంలో రోడ్‌షో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ఆయన ప్రసంగించనున్నారు. కొత్తగూడెం పాలకేంద్రం నుంచి ఎంజీరోడ్ మీదుగా రైల్వే స్టేషన్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటర్ వరకు భారీ ఎత్తున రోడ్ షో ఉంటుందని, వేలాది మంది ప్రజలు, అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

**-కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ నాయకులు**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త ::



భద్రాచలం పట్టణంలోని కొత్తపేట, జగదీష్ కాలనీ ఏరియాలలో మిత్రపక్ష కూటమి కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను గురించి ఆరు గ్యారెంటీవల వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలకు కలిగే ఉపయోగాల గురించి వివరించారు. తెలంగాణ వస్తే చదువుకున్న యువతకు ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు కన్న తల్లిదండ్రులను వదిలి ఉద్యమంలో చురుకుఐన పాత్ర పోషిస్తూ తమ ప్రాణాలను బలిచ్చి పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో, ఆత్మ బలిదానాలు వారి తల్లిదండ్రులకు కడుపు కోత తెప్పించింది తప్ప, ఎటువంటి ఉద్యోగ భర్తీలు జరగలేదని అన్నారు. పోటీ పరీక్షలు ఈ పదేండ్ల కాలంలో సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారి వయో పరిమితి కూడా దాటిపోయిందని అన్నారు. ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే సగం సగం పథకాలు కూడా పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డ్ ఇవ్వక ఇవ్వలేని ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పథకాన్ని కూడా నిరుద్యోగులకు దక్కలేదని అన్నారు. ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి చదువుకున్న మీ బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయండి అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలుసు నాగ సతీస్, టీడీపీ నాయకులు ఎస్కే అజీమ్, కొడాలి శ్రీనివాస్, కొడాలి చంటి, అబ్బినేని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ భూక్యా శ్వేత, భూక్య వీరన్న, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చింతిరేల సుధీర్, రాసమళ్ళ రాము, ధారా తరణ్‌మిత్ర, శీలం రామ్మోహన్‌రెడ్డి, మాగాపు రాజు, బొంత రమణ, అనసూర్య పాల్గొన్నారు.



# తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేసిన కేసిఆర్

**బిఆర్ఎస్‌తోనే తండాల అభివృద్ధి సాధ్యం**

**పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ**

**కుటుంబం కంటే పాలేరు ప్రజలంటేనే నా తండ్రికి ప్రేమ ఎక్కువ : కందాళ కుమార్తె దీప్తి**

ఖమ్మం రూరల్/కూసుమంచి, నవంబర్ 18, ప్రభాతవార్త





గిరిజన సంక్షేమానికి కేసిఆర్ తండాలను ప్రత్యేక పంచాయతీలుగా చేశారని, బిఆర్ఎస్‌తోనే తండాల అభివృద్ధి సాధ్యమవుతుందని పాలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. కూసుమంచి మండలం పురియా తండా, బోడియా తండా, బండమీద తండాల్లో కందాళ ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతిఒక్క కార్యకర్తా ఇంటింటికి తిరగండి.. అందరినీ ఓటు అడగండని కోరారు. అందరినీ ఓటు అడిగే హక్కు మనకు ఉందని, అందరికీ సేవ చేశానని ఆయన అన్నారు. తనకు, గత ఎమ్మెల్యే, మంత్రులకు తేడా మీరంతా చూశారని అన్నారు. అందరికీ నిత్యం క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటానని అన్నారు. అదేవిధంగా కూసుమంచి మండలంలో కిష్టాపురం, తురకగూడెంలో గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తురకగూడెంలో ప్రచారంలో కందాళ మాట్లాడుతూ గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని, కేసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బిసి బంధు, కేసిఆర్ కిట్ ఇలా ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెలా 3వేల రూపాయలు అంది స్తామని, 400లకు గ్యాస్ సిలీండర్ అంది స్తామని, ఆసరా ఫించన్లు ఐదువేలకు, వికాల ఁగులకు 6వేలకు, రైతుబంధు 16వేలకు, ఆరో గ్యశ్రీ గరిష్ట పరిమితి 15 లక్షలకు పెంచు తామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతో పాటు ఐదు లక్షల రూపాయలు బీమా వర్తింప జేస్తామన్నారు. ఈనెల 30 జరిగే ఎన్కిల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజ కవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

## నేడు భద్రాచలంలో కేటీఆర్ రోడ్ షో

భద్రాచలం ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు ఆదివారం భద్రాచలంలో బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు అభ్యర్థిత్వాన్ని బలపరచడానికై పట్టణంలో విస్తృతంగా రోడ్ షో నిర్వహించారు. ఉదయం 11 గంటలకు హెలికాప్టర్ ద్వారా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ఐటీసీ స్కూల్ క్యాంపస్‌లోని హెలిప్యాడ్‌లో దిగి భద్రాచలం చేరుకోనున్నారు. ముందుగా భద్రాద్రి రామయ్యని దర్శించుకుని 11:30 గంటలకు ఐటీడీఏ సమీపంలో ప్రచార రథం ద్వారా భద్రాచలం వీధులలో రోడ్ షో నిర్వహించనున్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో హాజరైన కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అనంతరం ప్రచారం రథంపై ప్రధాన వీధుల గుండా బ్రిడ్జి సెంటర్‌కి వెళ్లి ముగిస్తారు. భద్రాచలం రోడ్ షో ముగిసిన అనంతరం హెలిక్టాపర్‌పై ఇల్లందు వెళ్ళనున్నారు. ఈ నేపథ్యంలో బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ఐటీసీ స్కూల్ క్యాంపస్‌లోని హెల్‌ప్యాడ్ వద్ద బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ముస్లింల సమస్యల పట్ల కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేదు

**-పాలేరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజం**




**నేలకొండపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:**

ముస్లింల సమస్యలను పరి2ష్కరించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు చిత్తశుద్ది లేదని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం నేలకొండపలి ్లలోని శ్రీసీతారామ ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లీమ్ మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం జరిగి ంది. ఈ సభలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముస్లీమ్‌లు అంటేనే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అంటేనే ముస్లీమ్‌లు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, అన్ని కులాలు, మతాలను దగ్గరకు తీసుకుంటుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. కేసిఆర్‌కు చిత్తశుద్ది ఉంటే ముస్లీమ్ రిజర్వేషన్‌లపై ఎందుకు కోర్టుకు పోలేదని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలకే కాదు రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కూడా ముస్లీమ్ సోదరులు అందరూ కాంగ్రెస్ పార్టీకే మద్దతుగా ఉండాలని ఆయన చెప్పారు. నేలకొండపలి ్ల మండల కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్.ఖాజామియా అధ్యక్షతన జరిగిన ఈ సభలో స్థానిక ఎంపిపి వజ్జ రమ్య, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా, మండల నాయకులు సాధిక్, రహీమ్, ఖలీమ్, ఎస్‌కే.జమాల్, ఎస్‌కే.మీరా, ఎస్‌కే.సుబాని ్‌మియా, సైదులు, పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## ఎల్‌ఐసీ ఈడీసీపీఎస్‌పై పెన్షన్ స్కీంపై సమీక్ష

**కొత్తగూడెం, నవంబర్ 18 – ప్రభాతవార్త:**

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (పీఅండ్‌జీఎస్) పదవీ విరమణ పొందబోయే సింగరేణి అధికారులకు అందించే ఈడీసీపీఎస్ పెన్షన్ స్కీంపై జీఎం పర్సనల్ బసవయ్య ఇతర అధికారులతో, ఎల్‌ఐసీ ప్రతినిధులతో చర్చించారు. శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎల్‌ఐసీ అందిస్తున్న ఈడీసీపీఎస్ పెన్షన్ సదుపాయం పథకాలు అన్నింటిని కూడా ఒకసారి వివరించడం జరిగిందని, ఈ పథకంలో సింగరేణి సంస్థలో పదవీ విరమణ చేయబోవు అధికారికి ఎల్‌ఐసీ సంస్థలో ఉన్నటువంటి యాన్యుటీ పథకాలను పదవీ విరమణ తర్వాత వెంటనే తీసుకోకుండా కనిష్టంగా ఒక ఏడాది నుంచి గరిష్టంగా 12 సంవత్సరాల వరకు యాన్యుటీ పథకాన్ని వాయిదా వేసుకోవడం ద్వారా, వాయిదావేయబడిన సంవత్సరాల్లో పొందిన వడ్డీ మనం ముందు యాన్యుటీ కొనడానికి కట్టిన అసలుకు జోడిస్తారని అన్నారు. ఎల్‌ఐసీ అందిస్తున్న పథకాలనుసద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఎం హెచ్‌ఆర్‌డీ వెంకటేశ్వరరావు, జీఎం సోలార్ జానకీరాం, ఎల్‌ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ రీజినల్ మేనేజర్ దీపా శివదాసన్, ఎల్‌ఐసీ అధికారులు జక్కీర్, రామ కృష్ణ, ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివసారావు, డీజీఎంలు నారాయణరావు, అజయ్‌కుమార్, మూర్తి, ముకుంద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటి శ్రీనివాసరెడ్డికి భారీ మెజార్టీని కాంక్షిస్తూ ప్రసాద్‌రెడ్డి ముమ్మర ప్రచారం

**తిరుమలాయపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పాలేరు అసెంబ్లీ అభ్యర్ది పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భారీ మెజార్టీని కాంక్షిస్తూ కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి శనివారం రాత్రి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా రమణతండా, బలరాంతండా, బాలాజీనగర్‌తండా, బీసరాజుపల్లితండా, ఎదుళ్ళచెరువు పలు గ్రామాలలో గడపగడపకు వెళ్ళి హస్తం గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ మేనిఫోస్టోలో మహిళలు, వృద్దులు, నిరుపేదలు, నిరుద్యోగులు, రైతులు, కౌలు రైతుల కోసం 6గ్యారంటీలను పొందుపరిచినట్లు తెలిపారు. అర్హులందరికి కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్బంగా పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ బెల్లంశ్రీనివాస్, కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, ఎంపీపీ బోడా మంగీలాల్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, ఐఎన్‌టీయుసీ జిల్లా బాధ్యులు కొత్తా సీతారాములు, నాయకులు రామసహాయం, అరవిందరెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అవోక్, వేదుళ్ళ సర్పంచ్ బైరు మౌనిక, మహేష్, కాంగ్రెస్ జిల్లా యూత్ నాయకులు జాల కిరణ్, బాల నాగేశ్వరరావు, దూదిమెట్ల వెంకట్, సీపీఐ మండల స్థాయి కార్యదర్శి చీమ రామకృష్ణ, ఎంపీటీసీ భూక్యా శాంతమోహన్, వైఎస్ఆర్ టీపీ నాయకులు పాల్గొన్నారు.

## యాదవ్ అమర జవాన్ల పేరుతో అహీర్ రెజిమెంట్ ఏర్పాటు చేయాలి



**-వారి స్మారకార్థం మ్యూజియం ఏర్పాటు చేయాలి**

**-యాదవ్ అమర జవాన్ల రేజింగ్లా డే కార్యక్రమంలో చిత్తారు సింహాద్రి యాదవ్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

యాదవ అమర జవాన్ల త్యాగాల స్ఫూర్తితో యువత ముందుకు పోవాలని అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, అఖిల భారత యాదవ్ మహాసభ యువత ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పేర్కొన్నారు. 1942 నవంబర్ 18న చౌనీయులు భారత్‌లోకి చేసిన అక్రమ చొరబాటును సాహసోపేతంగా తిప్పి కొట్టి అమరులైన 114 మంది యాదవ్ అమర జవాన్లకకు నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకుంటూ శనివారం రే జంగ్లా డేను ఖమ్మంలోని అఖిల భారత యాదవ మహాసభ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకల వెంకట నర్సయ్య యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ.. చైనీయులు చొరబాటు సమయంలో యాదవ్ అమర జవాన్లు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, త్యాగం అజరామం అన్నారు. వారి సేవలు, దేశ భక్తిని గుర్తించి, అప్పటి కేంద్ర ప్రభుత్వం ఒక పరం వీర్ చక్ర, ఒక మహవీర్ చక్ర, 8 సేవా పతకాలను అందించి సత్కరించిందన్నారు. అయితే అంతటి త్యాగాల గురించి, రేజింగ్లా యుద్ధం గురించి చరిత్రలో కనీసం ఒక్క పుట కూడా లేకపోవడం బాధ కలిగిస్తుందని అన్నారు. ఎంతో ధైర్య సాహసాలు ప్రదర్శించి, దేశ ప్రజలను కాపాడిన 114 మంది యాదవ్ అమర జవాన్ల చరిత్ర ఇప్పటికీ చాలా మందికీ తెలియదని చెప్పారు. యాదవ్ అమర వీరుల చరిత్రని ఏ పాఠ్య పుస్తకంలోనూ చేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, తగు చర్యలు తీసుకొని, యువతలో దేశ భక్తిని మరింతగా పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని చిత్తారు సింమాద్రి యాదవ్ కేంద్రాన్ని కోరారు. రేజింగ్లా యుద్ధాన్ని గుర్తించి, యాదవ్ అమర జవాన్ల స్మృతియార్థం ప్రత్యేక మ్యూజియాన్ని ఏర్పాటు చేసి, రేజింగ్లా డేను అధికారికంగా ఘనంగా నిర్వహించాలని, అహీర్ రెజిమెంట్‌ను ఏర్పాటు చేయాలని యాదవ్ మహాసభ తరపున కోరారు. యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంఘం నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, దుబాకుల వెంకటేశ్వర్లు యాదవ్, చేతుల నాగేశ్వరరావు యాదవ్, వాకధాని కోటేశ్వరరావు యాదవ్, పొదిల సతీష్ యాదవ్, బండారు ప్రభాకర్ యాదవ్, పొదిల భూపతి యాదవ్, కనకబండి విజయలక్ష్మి యాదవ్, రేఖా మురళి యాదవ్, ఇమ్మడి రామారావు, రాగం బాబు యాదవ్, పంపు మురళి తదితరులు పాల్గొని యాదవ్ అమర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు.

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యం: డీఈవో

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 18 – ప్రభాతవార్త:**




డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు రాష్ట్రమంతటా ప్రతీ నెల మూడో శనివారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు జరుగుతున్న సందర్భంగా డీఈవో వెంకటేశ్వర చారి పాల్వంచలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గాంధీనగర్‌ను సందర్శించారు. పాటశాలలో జరుగుతున్న పీటీఎం సమావేశానికి హాజరైన తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రులు వారి పిల్లల చదువు పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి పాఠశాలలో జరిగే ఇలాంటి సమావేశాలకు హాజరుకావడం వల్ల విద్యార్థుల ప్రగతి ఏ స్థాయిలో ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని, ఉపాధ్యాయులతో మంచి సత్సంబంధాలు ఏర్పడటం వల్ల పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కవొచ్చని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్లు నాగరాజశేఖర్, సైదులు, సతీష్‌కుమార్, ఎంఈవో శ్రీరాంమూర్తి, కాంప్లెక్స్ హెచ్‌ఎం పద్మలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు సామాజిక సేవలపై అవగాహన

**-మణుగూరు డిగ్రీ కళాశాల**

**ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్**

*మణుగూరు, (ప్రభాతవార్త), నవంబర్ 18 :* విద్యార్థులకు సామాజిక సేవలపై అవగాహన కల్పించాలని ప్రతి శనివారం డిగ్రీ కళాశాల విద్యార్థులను వాలంటీర్లుగా కళాశాలలకు పంపించి సామాజిక సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొలిమెట్టు కార్యక్రమంలో పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులను తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలకు పంపి సేవా అంశాలపై పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జూపూడి అనిల్‌కుమార్, అధ్యాపకులు డాక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖరీమ్, డాక్టర్ అనురాధ, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ భాస్కర్‌రావు, సాంబమూర్తి, నాగిరెడ్డి, జబ్బార్, సతీష్, స్రవంతి, పాల్గొన్నారు.



## విద్యార్థులకు అస్వస్థత

*మణుగూరు, (ప్రభాతవార్త), నవంబర్ 18 :*



మండలంలోని అరుంధతీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు శనివారం మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత అస్వస్థతకు గురయ్యారు. భోజనం చేసిన అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో ఉపాధ్యాయులు వెంటనే వారిని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఫుడ్ పాయిజన్‌తోపాటు అపరిశుభ్రమైన త్రాగు నీరు కారణంగా వాంతులు అయినట్లు చికిత్స తర్వాత వారి ఆరోగ్యం పరిస్థితి నిలకడగా ఉండటంతో విద్యార్థులను ఆసుపత్రి నుండి ఇంటికి పంపించినట్లు తెలిపారు.

## ఓటరు స్లిప్‌లు పంపిణీ

*మణుగూరు, (ప్రభాతవార్త), నవంబర్ 18 :*



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శనివారం పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణం, మున్సిపాలిటీలో ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్, ఓటర్ గైడ్‌ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారి

*మణుగూరు, (ప్రభాతవార్త), నవంబర్ 18 :* మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలో మారుమూల గిరిజన గ్రామం బుగ్గలో పోకల్ స్ప్రే స్పెషల్ రౌండ్ దోమల నివారణ కోసం దోమల మందు పిచికారి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దోమల నివారణకై సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, ఉమేష్, కౌసల్య, రవి, మీనా తదితరులు పాల్గొన్నారు.



## సర్వసభ్య సమావేశం వాయిదా

*మణుగూరు, (ప్రభాతవార్త), నవంబర్ 18 :* మణుగూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం వాయిదా పడింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కారం విజయ్‌కుమారి అధ్యక్షతన నిర్వహించాల్సిన సమావేశం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున శాసన సభ ఎన్నికల దృష్ట్యా అధ్యక్షుల అనుమతితో సమావేశం వాయిదా వేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.చంద్రమౌళి తెలిపారు.

## ఓటరు స్లిప్పులు పంపిణీ

*కరకగూడెం,(ప్రభాతవార్త):*



కరకగూడెం మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 21 వ తేదీలోపు పంచాయితీలోని ప్రతి ఓటరుకు స్లిప్పులు అందజేసున్నట్లు తెలిపారు ఎవరికైనా ఓటరు స్లిప్పు అందక పోయిన పేరులో తప్పులు ఉన్నా తమను సంప్రదించాల సూచించారు..ఆయన వెంట పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## పోలీసుల ఫ్లాగ్ మార్చ్

*కరకగూడెం,(ప్రభాతవార్త):*




అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కరకగూడెం పోలీసులు శనివారం సాయంత్రం కరకగూడెం సెంటర్ నుండి భట్టుపల్లి స్కూల్ వరకు సాయుధ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు..ఈ సందర్భంగా ఏడూళ్ల బయ్యారం సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ..ఎన్నికలు ప్రశాతంగా జరిగేందుకు రాజకీయపక్షాలు,ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు..ఎన్నికల రూల్స్ ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని సూచించారు..శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు..ఈ ఫ్లాగ్ మార్చ్ కరకగూడెం ఎస్ఐ రాజారాం ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర బలిదాల సహాయంతో నిర్వహించారు.

## పదిలో నూరుశాతం ఉత్తీర్ణతకు కృషిచేస్తాం

*అశ్వాపురం,నవంబర్18,(ప్రభాతవార్త).*



పాఠశాలలో చదువుతున్న ఆంగ్ల తెలుగు మీడియం పదవతరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీకృష్ణ అన్నారు.శనివారం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవతరగతిలో రెండు మీడియాలలో కలిపి 44మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అందరి ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నామని అన్నారు.విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని,సెల్‌ఫోన్లకు టీవీలకు విద్యార్థులను దూరంగా వుంచాలని,పిల్లలను తల్లిదండ్రులు కూడా ఇంటివద్ద చదివించాలని కోరారు.పాఠశాలలో ఉదయం సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులకు విద్యార్థులంతా హాజరు కావాలని తెలిపారు.విద్యార్థుల ప్రతిభా పాటవాలపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పదవతరగతి బోధించే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సమావేశంలో మల్లెలమడుగు పంచాయతీ వార్డుసభ్యురాలు దేవరపు యాకమణి,ఎస్ఎంసీ సభ్యురాలు సోలిపురం గీత కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గౌతమీనగర్‌లో ఓటరు స్లిప్‌లు పంపిణీ

*అశ్వాపురం,నవంబర్18,(ప్రభాతవార్త).* ఈ నెల 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం మండలకేంద్రంలోని గౌతమీనగర్‌లో తహశీల్దార్ స్వర్ణలత ఓటరు స్లిప్‌లను పంపిణీచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 24గ్రామపంచాయతీలలో పోలింగ్ బూత్ లెవల్ ఆఫీసర్లు పోలింగ్ స్లిప్‌లను పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్వరరావు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ చక్రధరాచారి పాల్గొన్నారు.



# మైక్రో అబ్జర్వర్ల నియామకం

## -జిల్లాలో 173 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు -వృద్ధులు, వికలాంగులు ఇంటి నుండి ఓటువేసే అవకాశం

### -జిల్లాకు 570 అదనపు బ్యాలెట్ యూనిట్లు

ప్రభాతవార్త సూర్యాపేట :

ఈనెల 30న జరిగే ఎన్నికల పోలింగ్ పక్బడ్బందీగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం జిల్లాస్థాయిలో అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ఎన్నికల కోడ్ కూసినప్పటి నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి ఎన్నికల నిర్వహణలో అధికారులు తలమునకలైయ్యారు. ఒకవైపు ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటూనే మరోవైపు చెక్‌పోస్టు వద్ద గట్టినిఘా ఉంచి ముమ్మరంగా తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే చాల చోట్ల ఏలాంటి ఆధారాలు చూపని నగదు, బంగారం, తదితర వస్తువులను స్వాధీనపర్చుకుని సీజ్ చేసి కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎన్నికల పటిష్ట నిర్వహణకు అధికారులు మరిన్ని చర్యలు చేపట్టారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో 210మంది మైక్రోఅబ్జర్వర్లను నియమించారు. 173 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు.

మైక్రోఅబ్జర్వర్లు ఆయా కేంద్రాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం కూడా జిల్లాస్థాయిలో నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. నవంబర్ 30 పోలింగ్ రోజు ఉదయం 5గంటల 30నిమిషాలకు మాక్ పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. ఈ పోలింగ్‌లో 50ఓట్లు వేశారా లేదా అనేది మైక్రో అబ్జర్వర్లు పరిశీలించాల్సి ఉంటుంది. పోలింగ్ ఏజెంట్లు హాజరును కూడా తెలుసుకోవాలి. ఓటరు ఐడికార్డులతో ఓటర్లు వచ్చి ఓట్లు వేస్తున్నారా అనే విషయం చూడాలి. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. మొదటి విడత శిక్షణ పూర్తిచేసి మైక్రో అబ్జర్వర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రెండోవిడత శిక్షణ కూడా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో నిర్వహించనున్నారు. అంతేకాకుండా జిల్లాకు ఎన్నికల పరిశీలకులను కూడా నియమించారు. కెటాయించిన పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు పనిచేయాల్సి ఉంటుంది. ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ఇదిలా ఉండగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే మొదటి విడతగా పిఓలు, ఏపిఓలు, ఒపిఓలకు శిక్షణ ఇచ్చి ఎన్నికల నిర్వహణకు సంబందించి సూచనలు, సలహాలు ఇచ్చారు. రెండోవిడత శిక్షణ కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకునేలా పివిసి సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. సాధారణ పరిశీలకులు ఎప్పటికప్పుడూ పోలింగ్ కేంద్రాలను స్ట్రాంగ్‌రూంలను పరిశీలిస్తున్నారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకవర్గాల కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూంలను వారు పరిశీలించారు. ఇదిలా ఉండగా వృద్దులు, దివ్యాంగులు ఇంటి నుండే ఓటును వినియోగించుకునేలా అవకాశం కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలంటే ఇబ్బందిగా ఉండటంతో 12డి ఫారం ద్వారా ఇంటి నుండే ఓటు వేసుకునే అవకాశం ఈసారి ఎన్నికల కమీషన్ కల్పించింది. వృద్దులు, వికలాంగుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అధికారులు దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్‌కు 1,008 మంది వృద్దులు, దివ్యాంగులు దరఖాస్తులు చేసుకున్నారు. 31,454మంది పోస్టల్ బ్యాలెట్‌కు అర్హులు కాగా కొందరూ మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు నియోజకవర్గాల్లో దరఖాస్తులు పోస్టల్ బ్యాలెట్‌కు తక్కువగానే వచ్చాయని చెప్పక తప్పదు. ఏలాంటి పొరపాట్లు జరగకుండా వృద్దులు, వికలాంగులు ఇంటి నుండి ఓట్లు వేసుకునేందుకు అవకాశం కల్పించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో జిల్లాకు 570 అదనపు బ్యాలెట్ యూనిట్‌లు కెటాయించారు. ఈవిఎం గోదాంలలో డి.యులను పరిశీలించారు. హైద్రాబాద్ ఈసిఎల్ నుండి కంటైనర్‌లో 57 ఐరన్‌బాక్స్‌లలో 570బ్యాలెట్ యూనిట్‌లు జిల్లాకు వచ్చాయి. గోదాంలో పార్టీ అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో అధికారులు వాటిని భద్రపర్చారు. త్వరలో ఎఫ్ఎల్‌సి చేయనున్నారు. ఏది ఏమైనప్పటికి ఎన్నికలను పక్బడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాకు పారామిలంటరీ బలగాలు కూడా విధులు నిర్వహిస్తున్నారు.

# ఓబిసిలకు సముచిత స్థానం కల్పించి బిసి కమీషన్‌కు జాతీయ హోదా కల్పించాం






-బిజెపి అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తాం

-కెసిఆర్ ఒవైసితో కలిసి మత రాజకీయాలు చేస్తున్నారు

-కేంద్ర హోంమంత్రి అమీత్‌షా

ప్రభాతవార్త నల్గొండ:

ఓబిసిలకు సముచిత స్థానం కల్పించి బిసి కమీషన్‌కు జాతీయ హోదా కల్పించామని కేంద్ర హోంశాఖ మం త్రి అమీత్‌షా అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో మేకల అభినవ్ స్టేడియంలో బిజెపి సకలజనుల విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుటుంబ పార్టీలు అన్నారు. కెసిఆర్ కొడుకును ముఖ్యమంత్రిని, సోనియాగాంధీ కొడుకును ప్రధానమంత్రి చేయాలని చూస్తున్నార న్నారు. ఇవి కుటుంబ పార్టీలు కావా అని సభలో ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మతపరమైన రిజర్వేషన్‌లు అమలు చేస్తామన్నారు. అదేవిధంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ఘనంగా నిర్వహిస్తామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం సారా, మద్యం కుంభకోణంలో కూరుకపోయిందని విమర్శించారు. కెసిఆర్ ఓవైసితో కలిసి మత రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మీ ఓటు తెలంగాణ బ.ొ వి ష్ య త్ ్త న ం నిర్ణయిస్తుందని అమీత్‌షా సభలో పేర్కొన్నారు. కెసిఆర్ సర్కార్ కారు గ్యారేజీకి పోవడం ఖాయమన్నారు. కెసిఆర్ నల్లగొండ ప్రజలను మోసం చేశారని, కేంద్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటిలకు రూ.400కోట్లు కెటాయిస్తే దోచుకుందని చెప్పారు. దళితబంధు స్కీంలో లక్ష నుండి మూడు లక్షల వరకు తెలంగాణ ఎమ్మెల్యేలు 30శాతం దోచుకున్నారని విమర్శించారు. ప్రాజెక్టుల విషయంలో కెసిఆర్ అనేక వాగ్దానాలు చేసి అమలు పర్చడంలో విఫలం చెందారని అన్నారు. శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి అయిందా అని ప్రశ్నించారు. శివన్నగూడెం, బి.వెల్లెంల ప్రాజెక్టులు పూర్తి చేయడంలో మాట నిలబెటు ్టకోలేక పోయిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం, మిషన్ భగీరథ వేల కోట్లు అవినీతి జరిగిందని తెలిపారు. ఓబిసిలకు ఎంబిబిఎస్ సీట్లలో 27శాతం రిజర్వేషన్ కల్పించడంతో ఎంతో మంది బిసి బిడ్డలకు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. ఈ సభలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు డా.వర్షిత్‌రెడ్డి, నకిరేకల్, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థులు, రాష్ట్ర నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులు, దివ్యాంగులకు

## 21,22,23 తేదీలలో హోమ్ ఓటింగ్ సౌకర్యం



భువనగిరి, ప్రభాతవార్త :

వయోవృద్ధులు, దివ్యాంగులకు ఈ నెల 21,22,23 తేదీలలో ఎన్నికల కమీషనర్ హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్స్, పోలీసు అధికారులకు హోమ్ ఓటింగ్ ఏర్పాట్లపై నిర్వహించబడిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, అందుకోసం 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, 40 శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు భారత ఎన్నికల సంఘం 12డీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంతో ఇంటి వద్ద నుండే హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందని, ఈ నెల 21,22,23 తేదీలలో వారితో హోమ్ ఓటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భువనగిరి నియోజకవర్గం నుండి 316 మంది, ఆలేరు నియోజకవర్గం నుండి 309 మంది 12డీ ద్వారా హోమ్ ఓటింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం నియోజకవర్గాన్ని 4 టీముల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక టీంలో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, మైకో అబ్జర్వర్, పోలీసు ఆఫీసర్ ఉంటారని, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ సమయమని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు హోమ్ ఓటింగ్ షెడ్యూల్డ్ వివరాలు పోటీ చేసే అభ్యర్థులకు తెలియపరుస్తారని, అలాగే ఓటరుకు బూత్ లెవెల్ అధికారుల ద్వారా మీరు వెళ్ళే సమయం ముందుగానే తెలియపరచాలని సూచించారు. ఓటింగ్ గోప్యతను కాపాడేలా హోమ్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించాలని, ఓటరుఏ ఇంటి అడ్రస్సు ఇచ్చారో ఆ ఇంటికి మాత్రమే హోమ్ ఓటింగ్ కోసం వెళ్ళాలని సూచించారు. మీరు వెళ్ళినప్పుడు ఒక వేళ ఓటరు ఇంటిలో లేకపోతే మీరు 23వ తేదీన తిరిగి రెండవ సారి వస్తామని, అదే చివరి అవకాశమని తెలియజేయాలని, రెండవ సారి వెళ్ళినప్పుడు కూడా ఓటరు లేకపోతే అతను ఓటు వేసే అవకాశం కోల్పోతాడని వివరించారు. హోమ్ ఓటింగ్‌లో కంపార్టుమెంట్ ఏర్పాటు చేసి ఓటింగ్ గోప్యతను పాటించాలని సూచించారు.

# వెలుగు సిసి వేధింపులపై చర్యలేవి

-ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్నా

-పిడి దృష్టికి వెళ్లకపోవడంపై పలు అవమానాలు





చింతపల్లి ప్రభాతవార్త :

చింతపల్లి మండలంలోని వెలుగు కార్యాలయంలో మహిళా విఓఏలకు వేధింపులు తప్పడం లేదు. మండలంలోని మొత్తం 45 మంది విఓఏలకు గాను 37 మంది విఓఏలు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో 90 శాతం మహిళలలే కావడంతో సీసీలు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందనే చెప్పాలి. ఇప్పటికే చాలీచాలని జీతాలతో జీవితం వెళ్లదీస్తూన్న నసర్లపల్లి క్లస్టర్ పరిధి సిసి వేధింపులతో విఓఏలకు వేధింపులు మరోలా ఉన్నాయి. ఈ సారు ఎక్కడ డ్యూటీ చేసిన ఇదే పరిస్థితి ఉంటుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఈ క్లస్టర్ సీసీ పనితీరు మాత్రం ఆఫీసు పరువు తీసేలా ఉంది. ఈ సారు మాట వినకుంటే విఓఏల జీవితాలతో గ్రేడింగ్ పేరుతో వాళ్ళ వేతనాలతో పాటు మానసిక వేధింపులకు గురిచేస్తున్నడని, ఈనెల 10వ తేదీన మండల అధికారి ఏపీఎం విజయలక్ష్మికి నసర్లపల్లి క్లస్టర్ విఓఏలు ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్నా సదరు ఏపిఎం సిసిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని విఓఏలు శనివారం వెలుగు ఆఫీస్ ఏపిఎంను ప్రశ్నించారు. ఇప్పటికే గ్రేడింగ్ పేరుతో మూడు నెలల వేతనాలు రాకుండా చేసి మహిళా విఓఏలను మానసికంగా వేధించిన నసర్లపల్లి క్లస్టర్ సీసీ వెంకటరమణను వెంటనే సస్పెండ్ చేయాలని విఓఏలు కోరుతున్నారు. సదరు సిసికి ఏపిఎం వొత్తాసు పలుకుతూ సీసీపై చర్యలు తీసుకొని జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోకుండా కాలయాపన చేస్తున్నారని విఓఏలు ఆగ్రహం వ్యక్తం చేస్తారు. జిల్లా అధికారులు స్పందించి మహిళ విఓఏలకు న్యాయం చేసి సదరు సిసిపై చర్యలు తీసుకోకపోతే ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఇట్టి విషయంపై చింతపల్లి వెలుగు ఏపిఎంను వివరణ అడగగా ఇట్టి విషయంపై నేను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని చెప్పడం కోసమేరుపు...

# ప్రజాస్వామ్యం మనుగడకు ఓటు కీలకం



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్య మనుగడకు ఓటు కీలకమని సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కోదాడ త్రివేణి ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఓటర్ చైతన్య అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఓటు విషయంలో ప్రలోభాలకు గురికాకుండా సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఓటు వేయలని సూచించారు. ఒక వేళ అభ్యర్థులు ఎవరు ఇష్టం లేని పక్షంలో నోటాకు ఓటు వేయాలని కోరారు. ప్రజాస్వామ్య మనుగడ, సమర్థమైన పాలనా, సంక్షేమం కోసం మంచి పాలకుడిని ఎన్నుకునే స్వేచ్ఛ ఓటు హక్కు ద్వారా రాజ్యాంగం కల్పించిందన్నారు. ఎన్నికల నియామవలిని ఎవరైనా అతిక్రమిస్తే సంబంధిత ఆధారాలతో సి-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చెయ్యవచ్చని చెప్పారు. విద్యర్థులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు, తోటి వారిని కూడా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోదాడ తహసిల్దార్ సాయి గౌడ్, సిఐ టీ.రాము, త్రివేణి కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, సమాచార హక్కు పరిరక్షణ సమితి కోదాడ కోఆర్డినేటర్ పూర్ణచందర్‌రావు, సైదిరెడ్డి, సభ్యులు కట్ట శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది కేపీ చారి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అడిగే హక్కు దొరసానమ్మకు లేదు





**మునగాల, ప్రభాతవార్త :**
ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీ దొరసానమ్మ అయిన ఉత్తం పద్మావతికు లేదని కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని మాధవరం, ఈదులవాయితండా, నేలమర్రి, వెంకటాపురం గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార దాహంతో ఎన్నికల సమయంలో వచ్చి ప్రజలకు మొహం చూపని కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతికి నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. వాస్తవాలను పరిశీలించి అభివృద్ధిని పరిగణలోకి తీసుకుని తమను ఆశీర్వదించాలని అన్నారు. కష్టకాలంలో ఆదుకోకుండా బెంగుళూరు వెళ్ళే నాయకులను ఆశీర్వదిస్తే జరిగే పరిణామం ప్రజలకు తెలిసిందేనని అన్నారు. పార్టీ లబ్ధి పొంది తిరిగి కండువాలు మార్చే నాయకులను నమ్మవద్దన్నారు. గత ప్రభుత్వాలు చేయనటువంటి అభివృద్ధి కేసిఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేపట్టడం జరిగిందని అన్నారు. తెలంగాణలో పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామంలో ప్రజలకు కోట్లాది రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిస్తున్నారన్నారు. రైతులకు 24 గంటల కరెంటు ఇస్తూ ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా గోదావరి జలాలను అందించిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేడు రైతు బంధు వద్దని, 24 గంటలు వద్దని, 3 గంటలే ఇస్తామని చేసే ప్రకటనను ప్రజలు గమనించాలన్నారు. న్యాయమైన పాలన కావాలా, అవినీతి పాలన కావాలా అని ప్రజలు వాస్తవాలను గ్రహించాలని అన్నారు. ఈ నెల 30న నిర్వహించే ఎన్నికల్లో తమను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పీ.రమేష్, నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్‌కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మాదారం సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి, ఈదులవాగు తండా సర్పంచ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కాజ్‌వే నిర్మాణం చేపట్టాలి

**నడిగూడెం, నవంబర్ 18 ప్రభాతవార్త:**



నడిగూడెం చౌదరి చెరువు అలుగుపై కాజ్‌వే నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఏండ్ల తరబడి కాజ్‌వే నిర్మించకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. చెరువు నిండినప్పుడు అలుగు పోస్తుంది. ఈ అలుగు గుండా మునగాల మండలం కలకోవ తదితర గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అలుగు పోసినప్పుడు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. మరో రహదారి గుండా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా రైతులు పొలాలు, తోటలకు ఈ అలుగు గుండానే వస్తుంటారు. చెరువు అలుగు పోసినప్పుడు రాకపోకలకు ఇబ్బంది తప్పడం లేదు. కాజ్‌వే నిర్మించాలని పలుసార్లు విన న్నవించినప్పటికి ప్రయోజనం లేకుండా పోయింది. నిధుల మంజూరుకు గ్రామస్తులు విన్నపాలు కూడా అందజేశారు. ఇప్పటికైనా ఇబ్బందులను గుర్తించి నిధులు మంజూరు చేసి కాజ్‌వే నిరా ్మణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దెబ్బతిన గూనతో రాకపోకలకు ఇక్కట్లు

**నడిగూడెం, నవంబర్ 18 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నడిగూడెం యాదవబజార్‌లో అంతర్గత రహదారిపై నిర్మించిన గూన పెద్ద రంధ్రంపడి దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. తాత్కలికంగా మరమ్మత్తులు చేసినప్పటికి ప్రమాదకరంగానే ఉంది. నిత్యం సదరు రహదారి గుండా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు ప్రయాణిస్తూ ఉంటాయి. తెలియని వారు గుంటలో పడి కిందపడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మురుగునీరు ప్రవహించేందుకు రోడ్డుకు అడ్డంగా గూనను ఏర్పాటు చేశారు. రద్దీ కారణంగా గూన దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. పలు సందర్భాల్లో ట్రాక్టర్లు వేరే రహదారి గుండా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల ఇబ్బందులను గుర్తించి కొత్త గూన ఏరా ్పటు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.






## భద్రాచలానికి భక్తుల పాదయాత్ర

### వాసవి దేవాలయంలో భోజనాలు ఏర్పాటు



**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:**
ఎపిలోని ఏలూరుజిల్లా బుట్టాయిగూడెం మండలం కండ్రికగూడెం శ్రీ శిరిడిసాయిబాబ దేవాలయం నుండి పలువురు భక్తులు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు పాదయాత్రగా బయలుదేరారు. కార్తీక మాస పర్వదినాలను పురష్కరించుకొని దాదాపు 300ల మంది భక్తులు ప్రారంభించిన పాదయాత్ర శనివారం సాయంత్రం అశ్వారావుపేటకు చేరుకుంది. కాగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అధ్యక్షులు ముత్తా సుమాకర్ ఆధ్వర్యంలో కాకి హరదీప్, జగన్నాథంల సహకారంతో అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. కాగా పాదయాత్ర భక్తులు దేవాలయానికి చేరుకొని ప్రసాదాన్ని స్వీకరించారు. గత ఏడు సంవత్సరాలుగా భక్తుల సహాయ సహకారాలతో తాము పాదయాత్ర దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని 21వ తేదీ దానికి భద్రాచలం చేరుకుంటామని పాదయాత్ర భక్తులు తెలిపారు.

## కెటిఆర్ రోడ్‌షోకు రండి

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:**
అశ్వారావుపేటలో ఆదివార జరుగు కెటిఆర్ రోడ్‌షోను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. సమావేశమైన నాయకులు రోడ్‌షోకు ఏర్పాట్లపై చర్చించారు. ఆదివారం మద్యాహ్నం 3గంటలకు కెటిఆర్ ప్రచారం అశ్వారావుపేటలో జరుగుతుందనిప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకట రమణ, రావు జోగేశ్వరావు, జల్లిపల్లి శ్రీరామమూర్తి, శీమకుర్తి వెంకటేశ్వరావు, యుఎస్ ప్రకాషరావు, సంకా ప్రసాద్ పాల్గొన్నారు.

## సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గదర్శకంగా నిలవాలి



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**
సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శనివారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 4వ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వాగత వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల నుండి అనేకమంది సీనియర్లు ఉన్నత లక్ష్యాలకు ఎదిగారన్నారు. జూనియర్‌లు సీనియర్‌ల నుండి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. జూనియర్‌లకు సీనియర్‌లు మనో ధైర్యాన్ని కల్పించాలన్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తుంది అన్నారు. కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పొదగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కళాశాలలో అన్ని ప్రమాణాలు ఉన్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.గాంధీ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు పేరు తేవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఓడిలు ఎన్.రమేష్ స్రవంతి, నరేష్ రెడ్డి, జనార్దన్, ఎజాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.




# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి...

**ఎన్నికల పర్యవేక్షకుడు సూచనలు**

*కారేపల్లి, నవంబర్ 18, (ప్రభాతవార్త) :*

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను కల్పించాలని జిల్లా సాధారణ ఎన్నికల పర్యవేక్షకులు కానారాం శనివారం పేర్కొన్నారు. మండలంలో పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండల పరిధిలోని సింగరేణి, భాగ్యనగర్‌తండా, పోలంపల్లి, ఉసిరికాయలపల్లి, గాదెపాడు, మాణిక్యారం, ఎర్రబోడు, సీతారాంపురం గ్రామాలలోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలంపల్లి పోలింగ్ స్టేషన్‌లో మూత్రశాలలు ఇంకా ఏర్పాటు చేయకపోవడంతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మండల వ్యాప్తంగా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నారా...? లేదా...? ఘర్షణాత్మకమైన



పోలింగ్ కేంద్రాలపై ఆరా తీశారు. కొన్ని పోలింగ్ కేంద్రాలలో పాత పోలింగ్ కేంద్రం నెంబరు వేసి ఉండడానికి గమనించడంతో వాటి స్థానంలో వేసి కొత్త పోలింగ్ కేంద్రం నెంబర్ వేయాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాలపై సలహాలు, సూచనలు అందజేశారు. పోలింగ్ కేంద్రాల సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేసి ఎంపీడీవో చంద్రశేఖర్‌ను పోలింగ్ కేంద్రంలో ఓట్లకు సంబంధించి ఆర్‌ఐ నర్సింహారావు అందించిన సమాచారంతో సంతృప్తి చెంది ఇరువురిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సామినేని నర్సింహారావు, ఎస్సై పుప్పాల రామారావు, కార్యదర్శులు, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బీఎల్‌వో తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం విజయవంతం

*వైరా,నవంబర్18,(ప్రభాతవార్త):*

మార్పు స్వచ్ఛంద సంస్థ వైరా ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం శనివారం స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలు గ్రామాల నుంచి యువత స్వచ్ఛందంగా తరలి వచ్చి రక్తదానం చేశారు. ఒక మహిళలతో సహా మొత్తం 40మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని, ప్రజలు



విరివిగా రక్తదానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని అన్నారు. సామాజిక బాధ్యతతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, కంభంపాటి సత్యనారాయణ, మాదినేని నాగరాణి, షేక్ ఆషీఫ్, మల్లు మధులత, గుత్తికొండ వినోద్, కంచర్ల వీణాకుమారి, తాటిపల్లి సుధీర్, పులి నరేష్, శివకోటి విశ్వా, గరిడేపల్లి సాయి, ప్రశాంత్, రఘు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి: ఏసిపి

*కొణిజర్ల,నవంబర్18,(ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎనినకలను ఎన్నికల కమీషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపధ్యంలో శనివారం మండల పరిధిలో తీగలబంజర, రత్నాపురం, అల్లిపురం, సింగరాయపాలెం, గుబ్బగుర్తి తదితర గ్రామాల్లో స్థానిక వైరా ఏసిపి రెహమాన్, సిఐ ఎన్.సాగర్, కొణిజర్ల ఎస్సై శంకరరావు, సిఆర్‌పిఎఫ్ సిబ్బందితో కలిసి పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ ఈ నెల30న జరగబోయే అసెంబ్లీ





ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎటువంటి రాగ ద్వేషాలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని, ప్రతిఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజాపేట బీజేవైఎం అధ్యక్షులుగా వేణుగోపాల్

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట మండల సమావేశంలో శనివారం బీజేవైఎం రాజాపేట టౌన్ అధ్యక్షులుగా సంగం వేణుగోపాల్‌ని ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు బురుగు శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోయ మధు, మార్క శివ, సట్టు రవీందర్, ఎర్ర చిన్న, ఐరెని పరుశురాం, కోయ యాకుబ్, దోమల అంజి, ఊట్కూరి సాయి, చాలమనపల్లి సాయి, సాధనబోయిన విగ్నేష్, నాయకులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఎమ్మెల్యే కుమార్తె అంజలి ప్రచారం

*రాజాపేట (ప్రభాతవార్త):*

రాజాపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతురు అంజలి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మూడోసారి తన అమ్మను గెలిపించాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సంధిల వాణి భాస్కర్ గౌడ్, ఆడెపు రమాదేవి, సట్టు తిరుమలేశ, ఎర్రగోకుల జస్వంత్, మాడిశెట్టి సత్యనారాయణ, సందుల భాస్కర్ గౌడ్, గుర్రం నరసింహులు, కూతురు లింగం, బిళ్ళకుదురు రాజు, కోటయ్య, చింతల దాసు, చంద్రయ్య, రాజయ్య, సట్టు సిద్దులు ఉన్నారు.

## పారిశుద్ధ్యం పాటించని దేవాదాయ శాఖకు జరిమానా

*కారేపల్లి, నవంబర్ 18, (ప్రభాతవార్త) :*



ఇటీవల దసరా జాతర ఉత్సవాల సందర్భంగా ఉసిరికాయలపల్లి పంచాయితీ పరిధిలో గల కోటర్ మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో భారీ స్థాయిలో పారిశుధ్యం నెలకొన్న సంబంధిత దేవాదాయ శాఖ పట్టించుకోకపోవడంతో గ్రామ పంచాయితీ రూ. 25వేలు జరిమానా విధించింది. ఈ విషయమై ఉసిరికాయలపల్లి గ్రామంలో శనివారం పంచాయితీ కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ.... ఉసిరికాయలపల్లి గ్రామంలోని కోట మైసమ్మ ఆలయం వద్ద దసరా సందర్భంగా జాతర జరిగిందని, జాతర అనంతరం వ్యర్థాలను తొలగించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖపై ఉందన్నారు. వ్యర్థాలు తొలగించి, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని పలుమార్లు చెప్పామని, జాతర ముగిసి సుమారు 20రోజులు గడుస్తున్నా దేవాదాయ శాఖాధికారులు పట్టించుకోకపోవడంతో దేవాదాయ శాఖకు రూ. 25వేలు జరిమానా వేశామన్నారు. వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టకపోతే కఠిన చర్యలు వేస్తామని హెచ్చరించారు. జరిమానాకు సంబంధించిన రశీదును దేవాదాయ శాఖ సిబ్బంది మోహన్‌కు అందించినట్లు కార్యదర్శి పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు



*రాజాపేట (ప్రభాతవార్త):*

రాజాపేట మండలం జాల గ్రామ హరి జనులు శనివారం 100 మంది బిఆర్ఎస్ పార్టీలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డిల ఆధ్వర్యంలో మహేందర్ సమక్షంలో చేరారు. సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి -యాదగిరిగుట్ట రూరల్ సిఐ సురేందర్ రెడ్డి




*రాజాపేట (ప్రభాతవార్త):*

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా జరుపుకోవాలని యాదగిరిగుట్ట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం రాజాపేట మండలం సమస్యాత్మక గ్రామమైన రఘునాధపురం ఫ్లాగ్ మార్చ్ పోలీసు సిపిఎఫ్ జవాన్లతో కలిసి నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చు కొనసాగించి ఓటర్లకు మనోధైర్యాన్ని నింపారు. రాజాపేట ఎస్ఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

# సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం

## ఖమ్మం రీజనల్ మేనేజర్

*సత్తుపల్లి, నవంబర్ 17,ప్రభాతవార్త:*

ఉద్యోగుల సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆర్టీసి సంస్థ అభివృద్ధికి డ్రైవర్లు, కండక్టర్లే కీలకమని ఖమ్మం రీజనల్ మేనేజర్ సీహెచ్. వెంకన్న అన్నారు. శనివారం సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసినటువంటి రీజనల్ స్థాయి ప్రగతి చక్ర అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ సంస్థలో ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించడం వల్ల అధిక ఆధాయం గడించడం సాధ్యమవుతుందని అన్నారు. ఖమ్మం రీజన్ పరిధిలోని ఏడు డిపోలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది డ్రైవర్లు, 7 మంది కండక్టర్లు, ముగ్గురు టీమ్‌లో డ్రైవర్లు, 5 ప్రైవేటు బస్‌ల డ్రైవర్లను, ముగ్గురు మెకానిక్‌లను శాలువాలతో సత్కరించి నగదు పురస్కారం అందించారు. అదే విధంగా ఉత్తమ బస్ స్టేషన్‌గా ఎంపికైన ఖమ్మం పాత బస్టాండ్ డిపో మేనేజర్‌ను సన్మానించడం జరిగింది.





ఉద్యోగులు, ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఎక్కువ ఆధాయం వచ్చేందుకు నిరంతరం కృషి చేయాలని ఆకాక్షించారు. ప్రగతి చక్ర అవార్డులు పొందిన ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజులలో ఇతర ఉద్యోగులు కూడా అవార్డులు పొందే విధంగా కృషి చేయాలని కోరారు. అతి తొందరలోనే కొత్తగూడెం బస్ స్టేషన్ నందు ఆర్టీసీ డిస్పెన్సరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మణుగూరు మరియు భద్రాచలం డిపోల పరిధిలోని ఉద్యోగులు ఉపశమనం కలిగే అవకాశం ఉందన్నారు. ప్రగతి చక్ర అవార్డులకు ఖమ్మం రీజనల్ పరిధిలోని మొత్తం 25 మంది ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజులలో ఎక్కువ మంది అవార్డులు పొందే విధంగా కృషి చేయాలని రీజనల్ మేనేజర్ సీహెచ్. వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి, ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాసరావు, భద్రాచలం డిపో మేనేజర్ రామారావు, మణుగూరు డిపో మేనేజర్ స్వామి, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయానికి ఇంటింటి ప్రచారం

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 15,16వ వార్డులలో పర్యటించి కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటి పథకాలను గడపగడపకు తిరిగి ప్రచారం చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో విసుగుచెందిన ప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారని ఏ గడపను తాకినా ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రచార సమయంలో మహిళలు, పురుషులు, యువతి,యువకులు అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాంగ్రెస్‌పార్టీకి



పూర్తి మద్ధతు తెలియజేయడం సంతోషకరంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో మానుకోటలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిసిసెల్ జిల్లా నాయకులు సంపంగి రామచంద్రు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యకులు పల్లపు అశోక్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చెన్నూరి విజయలక్ష్మి, ఒబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, పట్టణ ఎస్టి సెల్ అధ్యక్షుడు తేజావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మురళీనాయక్‌ను గెలిపించుకొని సోమ్లతండా రుణం తీర్చుకుంటాం

### -గడపగడపకు ఆరు గ్యారెంటీల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

*మహబూబాబాద్,నవంబర్18, ప్రభాతవార్త*

సోమ్లతండా బిడ్డ డాక్టర్ మురళినాయక్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిపించుకొని సోమ్లతండా రుణం తీర్చుకుంటామని సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ, మహిళ నాయకురాలు లకావత్ పద్మలు అన్నారు. శనివారం గడపగడపకు కాంగ్రెస్ మ్యానిఫెస్టో, ఆరు గ్యారెంటిలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ మురళినాయక్ కుటుంబం వారి ముత్తాత నుండి నేటి తరం వరకు ఈ తండాకు కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారని అందుకు బహుమతిగానే



కాంగ్రెస్‌పార్టీ మురళినాయక్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిందని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో నేడు భూకబ్జాలు చేస్తూ పదేళ్లుగా పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర లచ్చిరాం, ఎంపిటిసి భూక్య రాంచందర్, విద్యార్థి జెఎసి నాయకులు సురేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో కర్నాటకమంత్రి శివరాజ్ ఎస్ తంగిడిగి ప్రచారం

*మహబూబాబాద్, నవంబర్18, ప్రభాతవార్త*

మహబూబాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్‌గా వచ్చిన కర్ణాటక రాష్ట్ర సాంఘిక సాంస్కృతిక శాఖ మంత్రి శివరాజ్ ఎస్ తంగిడిని శనివారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి భూక్య మురళినాయక్‌లు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులపై అతనితో సమీక్షించారు. వారి వెంట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

# సత్తుపల్లి వార్త

## ఓటు వినియోగం, ప్రాముఖ్యతపై కళా ప్రదర్శన



*తల్లాడ, నవంబర్ 18, ప్రభాతవార్త*

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, సత్తుపల్లి అసెంబ్లి నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు తల్లాడ తహశీల్దార్, ఎంపిడిఓ సారథ్యంలో సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి నలగాటి సుధాకర్‌రావు, టిఎస్ఎస్ కళా బృందం ఆధ్వర్యంలో శనివారం తల్లాడ పంచాయితీలో ఉన్న ఎన్ఎస్‌పి కాలనీ, శివాలయం సెంటర్, నారాయణపురం గ్రామాలలో ఓటు హక్కు, ఓటు వినియోగం, ఓటు ప్రాముఖ్యయతపై కళా ప్రదర్శన ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు, ఒత్తిడికి లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, ఈ ప్రజాస్వామ్య దేశంలో ఓటును అమ్ముకోకుడదంటూ కళా బృందం సభ్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని పంచాయితీ ఈఓ వై. సువర్ణ ఉమా, టీం సభ్యులు పిడియాల లక్ష్మయ్య, కోండ్రు జ్యోతి, మాచర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిఎల్‌పిఓ





*కల్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను శనివారం కల్లూరు డివిజనల్ పంచాయితీ అధికారి ప్రభాకర్‌రావు పరిశీలించారు. పాయ్‌పూర్, ముచ్చవరం, యజ్ఞనారాయణపురం, లింగాల, చెన్నూరు తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, మంచినీరు, వికలాంగులకు ర్యాంప్ తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రవికుమార్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుతంగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

*గార్ల, నవంబర్18 ప్రభాతవార్త:*

ఈనెల30న జరుగనున్న అసెంబ్లి ఎన్నికల్లో ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుతంగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకొని ఓటువేయాలని ఎస్సై బాణోత్ వెంకన్న, ఎంపిడిఓ రవీందర్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అన్నారు. ఓటుహక్కును అవగాహనపై మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల, పలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి నెహ్రూసెంటర్‌కు చేరుకొని ఓటుహక్కు సద్వినియోగంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం లాంటి ఓటును ఎన్నికల్లో ఎటువంటి ప్రలోబాలకు లోనుకాకుండా ఓటును వినియోగించుకో వాలన్నారు. ఓటరును ఎటువంటి ఒత్తిడి గాని, ప్రలోభాలకు గురిచేయాలని ఎవరైనా ప్రయత్నిస్తే హెల్ప్‌లైన్ ద్వారా ఎలక్షన్ అధికారులకు పిర్యాదు చేయవచ్చని సూచించారు. ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును సక్రమంగా వినియో గించుకొని ఓటువేయాలని, సరియైన ఓటుద్వారా సరియైన సమాజాన్ని నిర్మించుకొవచ్చని, ఓటును సద్వినియోగం చేసుకొనే విధానం, తగిన సమాచారంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఎన్నికల కౌంటింగ్‌కు సిద్ధండా ఉండాలి





## జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

శాసన సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్‌కు సంసిద్ధంగా ఉండాలని కౌంటింగ్ సూపర్వైజర్‌లు, కౌంటింగ్ అసిస్టెంట్ లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్లో కౌంటింగ్ సూపర్ వైజర్‌లు,కౌంటింగ్ అసిస్టెంట్‌లకు ఎన్నికల కౌంటింగ్‌పై ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు శాసనసభ నియోజకవర్గాలైన నల్లగొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నకిరేకల్, మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు డిసెంబర్ 3న మిర్యాల గూడ రోడ్డు తిప్పర్తి మండలం అని శెట్టి దుప్పలపల్లి పరిధిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాములలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించ నున్నట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకుఎన్నికల కౌంటింగ్ మాన్యువల్ పై పూర్తి అవగాహనను ఏర్పరచుకొని పకడ్బందీగా పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, నిస్పక్ష పాతం గాఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించాలన్నారు. కౌంటింగ్ కేంద్రంకు కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6 గంటలకు రిపోర్ట్ చేయాలన్నారు. కౌంటింగ్ డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. మొదటపోస్టల్ బ్యాలట్ ఓట్లను లెక్కించాలని, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభించిన 30 నిమిషాలకు ఈవీఎంల లెక్కింపు చేపట్టాలన్నారు. ఈవీఎంల లెక్కింపు అనంతరం రిటర్నింగ్ అధికారి డ్రా ద్వారా ఎంపిక చేసిన ఐదు పోలింగ్ కేంద్రాల వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలన్నారు. ఈవీఎం లను లెక్కించే సమయంలో ఏదేని కంట్రోల్ యూనిట్‌లో రిజల్ట్ రానట్లయితే సంబంధిత పోలింగ్ కేంద్రానికి సంబంధించిన వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలన్నారు. పోలింగ్ కేంద్రం వారీ కౌంటింగ్ రిజల్ట్ ను ఫారం 17సి పార్ట్-2 నందు నమోదు చేయాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌లను ఏ విధంగా లెక్కించాలి, ఈవీఎం మెషిన్లలోని కంట్రోల్ యూనిట్ ద్వారా కౌంటింగ్ ప్రక్రియపై విధివిధానాలను వివరించారు. ఎన్నికల కౌంటింగ్‌లలో తుది నిర్ణయం ఆర్వోల దేనన్నారు. శిక్షణలో భాగంగా ఎన్నికల కౌంటింగ్ ఈవీఎం మిషన్ల ద్వారా ఏ విధంగా లెక్కించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడంతో పాటు వివిధ ప్రొఫార్మాలపై, అనెక్స్చర్లపై, ఫామ్ 17 సి లోని అంశాలపై సమగ్ర వివరాలను వివరించి సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. ఈశిక్షణ తరగతులలో ఎన్నికల శిక్షణా నోడల్ అధికారులు రాజ్‌కుమార్, వెంకయ్య, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్ పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి హ్యాట్రిక్ విజయం ఖాయం

## డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

*తుంగతుర్తి, నవంబర్ 18 ప్రభాతవార్త:*

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనం తరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి బిఆర్ఎస్ మెనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. మండలంతో పాటు మన గ్రామం మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ అబ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలను అందుతాయని వివరించి



బిఆర్ఎస్ మెనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మామిడి వెంకన్న, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మల్లేపాక రాములు, ఉపసర్పంచ్ పరమేష్, గుడిపాటి వీరయ్యతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

*నాగార్జునసాగర్, నవంబర్ 18, ప్రభాతవార్త:*

నందికొండ మున్సిపాలిటీలోని 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్‌రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన నందికొండ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మసీదురాము, బిఆర్ఎస్ నాయకులు బత్తుల గోవిందు, దాసరి హనుమంతు పున్న వెంకటేశ్వర్లు గడ్డ మీద రవి, పి.ఆనంద్‌పాల్, మసీదు మధు, కొరడాల రామాంజనేయులు, తమ్మిశెట్టి నరసింహరావులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, రాంబాబు, ఊర శ్రీను, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షాను కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 18:*

నల్లగొండ జిల్లాలో భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్నటువంటి సకల జనుల విజయ సంకల్ప సభకు హాజరైన కేంద్ర రాష్ట్ర హోంశాఖమాత్యులు అమిత్ షాను హాలియా మున్సిపాలిటీకి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పానుగోతు రవికుమార్ కలిశారు. అమిత్ షాకు సాగర్ నియోజక వర్గంలో జరుగుతున్న రాజకీయాల గురించి అయనకు వివరించారు.

## చెరువుమాధారంలో పోలీసుల కవాతు

*నేలకొండపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:*



చెరువుమాధారం గ్రామం నందు శనివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికలలో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీసులు కవాతు నిర్వహించారు. రాజకీయ పార్టీల నాయకులు తప్పని సరిగా ఎన్నికల నిభందనలు పాటించి ప్రచారం చేసుకోవాలని సూచించారు.

## మున్నూరు కాపు భవన నిర్మాణానికి శంఖుస్థాపన

*బీబీనగర్, నవంబర్ 18 ప్రభాతవార్త*

మండంలంలోని కొండమడుగు గ్రామంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మీసాల నరసింహ ఆద్వర్యంలో మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి శనివారం శంఖుస్థాపన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంకూరి సత్తయ్య, జల్లి అంజయ్య, పద్మ, రాజయ్య, తోట సత్తయ్య, పోడిశెట్టి గోపాల్, యూత్ సభ్యులు పద్మ, చరణ్ రాజ్, జల్లి అభిలాష్, సాయిరాం, తోట హరిక్రిష్ణ, పద్మ, సాయి తదితరులున్నారు.




## పిండిప్రోలులో చావా ఇంటింటి ప్రచారం



*తిరుమలాయపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది విద్యార్థులు ప్రాణ త్యాగం చేయగా చెల్లించి పోయిన సోనియాగాంధీ పక్క రాష్ట్రంలో పార్టీ నష్టపోతుందని తెలిసిన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీనీ మోసం చేసి తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి చూస్తున్నారని కాంగ్రెస్ పాలేరు డివిజన్ నాయకులు చావా శివరామకృష్ణ శనివారం పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీలతో పాటు ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోని పిండిప్రోలు గ్రామ ప్రజలకు వివరించేందుకు ఇంటింటికి తిరుగుతూ పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీ'నివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 2 నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10/10 స్దానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంకా ఎన్నికల సమయానికి 10రోజుల సమయం ఉండడంతో కాంగ్రెస్ సైనికులు శక్తివంతం లేకుండా కృషి చేసి శ్రీనన్నను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దొడ్డ గురవయ్య, రావూరి యాకుబ్‌రావు, చామకూరి శ్రీనివాస్, మేకల సత్యనారాయణ, జాల కిరణ్, చామకూరి నర్సయ్య, కృష్ణయ్య, టెంకటి నాగయ్య, గోకెనపల్లి శ్రీను, రామిండ్ల వెంకన్న, జాల నాగేశ్వరరావు, దూదిమట్ల వెంకట్ పాల్గొన్నారు.

## పెట్రోల్ పోసుకుని యువకుడు ఆత్మహత్య

*నేలకొండపల్లి, ప్రభాతవార్త:*



కొరట్లగూడెం గ్రామంకు చెందిన వరికుప్పల గోపి (30) అనే యువకుడు శనివారం వంటి పై పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ కలహాల కారణంగానే సదరు యువకుడు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు.

## అందుబాటులో ఉన్న వారిని ఆశీర్వదించండి

*మునగాల, ప్రభాతవార్త :*

ప్రజలకు అందుబాటులో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ది బొల్లం మల్లయ్యయాదవ్‌ను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, ఎమ్మెల్సీ టి.రవీందర్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కలకోవ, మునగాల, నారాయణగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. పిలిస్తే పలికి అందుబాటులో ఉండే బొల్లం మల్లయ్య యాదవ్‌ను గెలిపించాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రతి ఓటరుపై ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే విద్యా, వైద్యం, సాగు నీరు, త్రాగునీరు, విద్యుత్ రంగాలలో గణనీయంగా అభివృద్ధి జరిగిందన్నారు. గత 9 ఏండ్లుగా జరిగిన అభివృద్ధి మునుపెన్నడూ జరగలేదని ప్రజలకు తెలిపారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణలోని ప్రతి ఇంటికి చేరాయన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరిగిందంటే ఒక్క బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రజలు బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధిని గుర్తు చేసుకుని తిరిగి కేసిఆర్ గెలుపుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాటలు, కల్లిబొల్లి మాటలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ పాలనలో అనుభవించిన కష్టాలు, బాధలు ప్రజలకు తెలియనివి కాదన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తే తెలంగాణ వెనుకబాటుకు గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.

# ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం, నవంబర్ 18, ప్రభాతవార్త ః

అధికారులు సమన్వయంతో ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ శనివారం పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణుఎస్ వారియర్‌తో కలిసి నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్, బ్యాంకర్లు, ఇన్ కంట్యాక్స్ అధికారులతో ఎన్నికలలో డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాల నియంత్రణకై చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అంతర్ రాష్ట్ర అంతర్‌జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి గోడౌన్, పంక్షన్‌హాల్‌లు, వెర్ హౌజుల్లో నిల్వలను ఉంచే అవకాశం ఉన్నందున తనిఖీలు చేపట్టాలన్నారు. సరిహద్దులోని ఇతర రాష్ట్రప్రాంతాల్లో డబ్బు, ఇతరత్రా నిల్వలు, చేసి తరలించే ప్రయత్నం చేస్తారని, అప్రమత్తంగా ఉండి, ఇట్టివి జరగకుండా చూడాలన్నారు. బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీల నివేదిక సమర్పించాలని, అట్టి నివేదికలో పెద్ద మొత్తంలో ఉన్న వాటిని పరిశీలించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ టీములు సీజింగ్‌లో ప్రోటోకాల్ పాటించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ ప్రసాదరావు, డీసీవో విజయకుమారి, ఎల్డిఎం శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్రరెడ్డి, ఏసీపీలు, బ్యాంకర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను తనిఖీ చేసిన కలెక్టర్



అసెంబ్లీ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ శనివారం తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఈవీఎం భద్రపరిచే ర్యాక్‌లు పరిశీలించారు. కిటికీలు, భద్రతను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి టేబుల్, పోస్టల్ బ్యాలెట్ టేబుల్, ఏజంట్ల టేబుళ్ళ ఏర్పాటు పై సూచనలిచ్చారు. లెక్కింపు కొరకు ఏర్పాటు చేసిన 14టేబుళ్ళు, రాజకీయ పార్టీల ఏజెంట్లు చూడడానికి వీలుగా ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్‌నుండి కౌంటింగ్ కేంద్రానికి ఈవిఎంల రవాణా, రిటర్నింగ్ అధికారి ఇతర అధికారుల ప్రవేశం అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్ల ప్రవేశాలను పరిశీలించారు. టేబుళ్ళ ఏర్పాటు, భద్రత, ఈవిఎంల కదలికలు, సిబ్బంది, అభ్యర్థులు, అబ్యర్థుల ఏజెంట్ల కదలికలపై చేపట్టాల్సిన చర్యల గురించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, అదనపు డీసీపీ ప్రసాద్‌రావు, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్‌ప్రసాద్, ఏఇఇ విశ్వనాథ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటా

### పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

### బీఆర్ఎస్‌లో చేరిన మహమ్మదాపురం గ్రామస్తులు

తిరుమలాయపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త ః

తనను నమ్ముకున్న కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటానని ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శనివారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు మండల మహిళా అధ్యక్షురాలు కేశరాజు శీలత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బీఆర్ఎస్ పాతర్లలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. త సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నియోజకవర్గ ప్రజలందరికీ క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటూ పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ కేశరాజు శ్రీనివాస్‌రావు, గార్ల కృష్ణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పాము హల్చల్



బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసు పత్రిలో సుమారు 9 అడుగులు ఉన్న పాము బుసలు కొడుత భయ భ్రాంతులకు గురి చేసింది. పక్కనే ఉన్న పాఠశాల విద్యార్థులు, రోడ్డుపై వెళ్లే వాహనదారులు, ప్రజలు పెద్ద మొత్తంలో ఆ పామును చూసేందుకు వచ్చారు. విషయం గ్రామస్తుడు సొకత్ అలికి విషయం చెప్పడంతో అక్కడకు చేరుకొని అట్టి పామును పట్టుకొని దూరంగా తీసుకువెళ్లి వదిలి పెట్టారు.



## నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల పోలింగ్ స్టేషన్లను సందర్శించిన డిఎస్పీ

అశ్వాపురం, నవంబర్18, ప్రభాతవార్త

మండలంలోని నక్సల్స్ ప్రభావిత మారుమూల గ్రామాలైన తుమ్మలచెరువు గొందిగూడెం వెంకటాపురంలో వున్న పోలింగ్ స్టేషన్లను శనివారం మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలు భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకు భయభ్రాంతులకు గురి కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటును సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో 100కు డయల్ చేస్తే పది నిమిషాలలో పోలీసులు మీ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ ఎస్సైలు సురేష్ తిరుపతిరావు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు



## - జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 18 – ప్రభాతవార్త:

శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు ఉండేలా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అల అధికారులకు సూచించారు. శనివారం పోలీస్, రిటర్నింగ్, ఆర్అండ్‌బీ, సర్వేలాండ్స్ రికార్డ్సు శాఖల అధికారులతో ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాట్లపై ఆమె సమీక్షా సమావేశాన్ని పాల్వంచ అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు నవంబర్ 30న శాసనసభ ఎన్నికలకు పోలింగ్ ముగిసిన తరువాత డిసెంబర్ 3న పాల్వంచలోని అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపులకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అత్యంత భద్రత ప్రమాణాల మధ్య ఈవీఎంలను భద్రపరచాలని ఈ చర్యల్లో భాగంగా కేంద్రం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, కౌంటింగ్‌ల వద్ద కట్టుదిట్టమైన రెండంచల రక్షణ వ్యవస్థ, ఇనుప మెస్‌లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ఏర్పాటు, పర్యవేక్షణకు విద్యుత్‌శాఖ ఎస్ఈ స్థాయి అధికారి నోడల్ అధికారిగా బాధ్యతలను నిర్వహిస్తారన్నారు. లెక్కింపు సిబ్బందికి గుర్తింపుకార్డులు జారీ చేయాలని, అనుమతి లేని వ్యక్తులను కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు. బారికేడ్ల ఏర్పాట్లలో ఆర్అండ్‌బీ అధికారులు మూడంచల భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ కేంద్రాల వద్ద పర్యవేక్షణ బాధ్యతలను ఆర్అండ్‌బీ ఇంజినీర్లను కేటాయించాలన్నారు. హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను అందుబాటులో ఉంచాలని, కేంద్ర పరిసరాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రత చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది, ఉద్యోగుల వివరాలను పోలీసుశాఖను అందించాలన్నారు. ఈనెల 25 నుంచి కళాశాల పూర్తిగా ఎన్నికల అధికారుల ఆధీనంలో ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహించి సన్నద్ధం చేయాలన్నారు. లెక్కింపుకు ఈవీఎంలను తీసుకువచ్చే సిబ్బందికి కోడ్‌ను అమలు చేయాలన్నారు. అగ్నిమాపక యంత్రాలు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, లెక్కింపు పూర్తి అయ్యేవరకు విధులు నిర్వహించే ఉద్యోగులు ఆవరణను విడిచి వెళ్లడానికి అనుమతి లేదన్నారు. జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతు లెక్కింపు కేంద్రం వద్ద పోలీస్ యంత్రాంగంతో పాటు కేంద్ర బలగాలతో బందోబస్తును నిర్వహిస్తున్నామని, 80సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేపడతామన్నారు. నిరంతరాయ విద్యుత్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తాన్ని వీడియో గ్రాఫీకి చర్యలు తీసుకోవాలని, గుర్తింపుకు సైన్‌బోర్డులు ఏర్పాటు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు ప్రతీక్‌జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్, ఆర్అండ్‌బీ ఈఈ భీంలా, సర్వేల్యాండ్స్ రికార్డు ఏడీ కుసుమకుమారి, తహాసిల్దార్లు పాల్గొన్నారు.



### – ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అధికారులు

ఓట్ల లెక్కింపు కేంద్రంలోని ఏర్పాట్లను జిల్లా అధికారుల బృందం పరిశీలించింది. శనివారం పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు కమల్ కిషోర్, హరి కిషోర్‌తో కలిసి జిల్లా జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ఎస్పీ వినీత్‌లు పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల ఏర్పాట్లపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు ప్రతీక్‌జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్, భీంలా, కుసుమ కుమారీ పాల్గొన్నారు.